RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 52 పేజీలు - 08 సోమవారం 19 జనవరి 2026

## భద్రతా దళాలపై ఉగ్రవాదుల కాల్పులు
## కిష్త్వార్‌లో కొనసాగుతున్న భీకర ఎన్‌కౌంటర్

**తొలి అక్షరం/జమ్మూ కాశ్మీర్ : జనవరి 18:** జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో భారత భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతమైన సింగ్‌పూర్‌లో భారత సైన్యం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా, ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. దీంతో వారు ప్రతీకారం తీర్చుకున్నారు. ఆ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీంతో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. చత్రు ప్రాంతంలోని మాండ్రాల్-సింఘురా సమీపంలోని సోనార్ గ్రామంలో ఆదివారం (జనవరి 18) మధ్యాహ్నం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కాల్పులు ప్రారంభమయ్యాయని ఆర్మీ అధికారులు తెలిపారు. ఆ ప్రాంతానికి అదనపు బలగాలను మోహరించారు. ఇద్దరు లేదా ముగ్గురు ఉగ్రవాదులు ఈ ప్రాంతంలో దాక్కున్నట్లు అనుమానిస్తున్నట్లు భద్రతా వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్రవాదులు జైష్-ఎ-మొహమ్మద్ గ్రూపుతో అనుబంధంగా ఉండవచ్చని భావిస్తున్నారు. స్థానిక పోలీసులు, ప్రత్యేక భద్రతా బలగాలతో కలిసి ఉమ్మడి ఆపరేషన్ సమయంలో ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు చిక్కుకున్నారని తెలిపారు. ఉగ్రవాదుల ఉనికిని గుర్తించిన తరువాత, వారు తప్పించుకోకుండా నిరోధించడానికి భద్రతా దళాలు మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) ఉగ్రవాదుల బృందం ఈ ప్రాం తంలో చిక్కుకున్నట్లు ఆర్మీ వర్గాలు సూచిస్తున్నాయి. అయితే, ఉగ్రవాదుల గుర్తింపునకు సంబంధించి అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తు న్నామని, ఆపరేషన్ ముందుకు సాగుతున్న కొద్దీ మరిన్ని వివరాలు వెల్లడిస్తామని భద్రతా సంస్థలు తెలిపాయి. స్థానిక పోలీసులు, సైనిక సిబ్బంది జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. ఎన్‌కౌంటర్ సమయంలో భారీ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాదులు AK-47 రైఫిల్స్, గ్రెనేడ్లు, ఇతర ఆయుధాలతో ఉన్నట్లు అనుమానిస్తున్నారు.


## వైఎస్ఆర్ మీద కోపంతోనే నన్ను ఇలా చేస్తున్నారు
# ఆ గద్దలను రానివ్వను

- ఆ పత్రికలో అడ్డగోలు రాతలు
- ఆయన మీద కోపాన్ని నామీద చూపిస్తున్నారు
- నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం
- ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి




**తొలి అక్షరం/హైదరాబాద్ :జనవరి 18:**సింగరేణి బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తన పేరును బయ టకు తీయటంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర ామార్క ఒక ప్రముఖ మీడియా సంస్థ కథనంపై అత్యంత ఘా టుగా స్పందించారు. సింగరేణి బొగ్గు గనుల టెండర్ల వ్యవ హారంలో తన పేరును ప్రస్తావిస్తూ సదరు పత్రికా యజమాని రాసిన కథనాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తాను రాజకీ యాల్లోకి వచ్చింది ఆస్తులు సంపాదించడానికో, పదవుల కోసమో కాదని, ప్రజల ఆస్తులను కాపాడటమే తన పరమావధి అని ఆయన స్పష్టం చేశారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సమాజంలోని వనరులను ప్రజల ందరికీ సమానంగా పంచాలనే ఆశయంతోనే తాను ప్రజా జీవితంలోకి వచ్చానని తెలిపారు. సింగరేణి అనేది కేవలం ఒక సంస్థ కాదని, అది తెలంగాణ ప్రజల ఆస్తి, రాష్ట్ర ప్రజల ఆత్మ అని ఆయన అభివర్ణించారు. ప్రజలను పీక్కుతింటున్న గద్దల నుంచి ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికే తాను ఈ బాధ్యతలో ఉన్నానని చెప్పారు. తాను ఇక్కడ ఉన్నంత కాలం ఏ ఒక్క గద్దను కూడా సింగరేణి దరిదాపుల్లోకి రానివ్వనని ఆయన హెచ్చరించారు. సదరు మీడియా సంస్థ రాసిన టెండర్ల ఆరోపణలపై భట్టి విక్రమార్క సాంకేతిక వివరణ ఇచ్చారు. టెండర్లను పిలిచేది సింగరేణి సంస్థ, దాని బోర్డు అని, నిబంధనలను కూడా సంస్థే ఖరారు చేస్తుందని ఇందులో మంత్రి ప్రమేయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. గనులు క్లిష్టతరమైన ప్రాంతాల్లో ఉన్నప్పుడు ఫీల్డ్ విజిట్ (క్షేత్రస్థాయి పరిశీలన) నిబంధన విధించడం సర్వసాధారణ మని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా ఇవే నిబంధనలను అనుసరిస్తాయని ఆయన గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా కథనాలు రాయడం తగదని హితవు పలికారు. గత జ్ఞాపకాలను ప్రస్తావిస్తూ.. తాను దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహి తుడిని కావడం తో ఆయన మీద ఉన్న కోపంతోనే ఇప్పుడు తనపై ఇటువంటి అసత్య కథనాలు రాస్తు న్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పత్రికా స్వేచ్ఛను అడ్డుపె ట్టుకుని ప్రజా ప్రతినిధుల వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చవద్దని ఆయన కోరారు. వ్యక్తుల వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం లేదా ఎవరి గురించి అయినా నీచమైన పనులు చేయించడం వంటి వీక్ క్యారెక్టర్ తనది కాదని అని ఆయన స్పష్టం చేశారు. మీడియా సంస్థల మధ్య ఉన్న అంతర్గత పోటీలోకి తనను లాగొ ద్దని, నిజానిజాలను ప్రజలే తేలుస్తారని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ఓట్ల కోసం అసోం భూమిని
### చొరబాటుదారులకు కాంగ్రెస్ అప్పగించింది



**తొలి అక్షరం/అసోం జనవరి 18:** కాంగ్రెస్ పాలనలో అసోం భూములు చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపణలు చేశారు. ఓట్ల రాజకీయాల కోసమే అప్పట్లో అక్రమ వలసదా రులను ప్రోత్సహించారని విమర్శిం చారు. అసోంలోని కలియాబోర్‌లో నిర్వహిం చిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో అసోంలో చొరబాట్లు పెరిగాయని, అడవులు, వన్యప్రాణుల మార్గాలు, సంప్రదాయ సంస్థలపై అక్రమ ఆక్రమణలు జరిగాయని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అసోం సంస్కృతి, గుర్తింపును కాపాడేందుకు చర్యలు తీసుకుంటోందని ప్రధాని పేర్కొన్నారు. అక్రమంగా భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అసోం గుర్తింపును రక్షించడమే తమ లక్ష్యమని, భూముల్ని కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారుకాంగ్రెస్ నెగెటివ్ రాజకీయాలకు ప్రజలు ఇక మద్దతు ఇవ్వడం లేదని ప్రధాని స్పష్టం చేశారు. అభివృద్ధికి స్పష్టమైన అజెండా లేకపోవడంతో కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రజల తొలి ఎంపికగా మారిందని, మంచి పాలన, అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీపై నమ్మకం పెట్టుకుంటున్నారని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలను ఉదహరిస్తూ, బీజేపీపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని మోదీ పేర్కొన్నారు. బిహార్‌లో 20 ఏళ్ల తర్వాత కూడా రికార్డు ఓట్లు, సీట్లు బీజేపీకే వచ్చాయని గుర్తుచేశారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లోనూ బీజేపీకి ప్రజలు రికార్డు మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ జన్మస్థలమైన ముంబైలోనే ఆ పార్టీ నాలుగో, ఐదో స్థానాలకు పరిమితమైందని వ్యాఖ్యానించారు. కేరళలో తొలిసారిగా బీజేపీ మేయర్ ఎన్నికయ్యారని, రాజధాని తిరువనంతపురంలో బీజేపీ పాలనలో ఉందని చెప్పారు. దేశం అంతటా ప్రజలు అభివృద్ధి, పాలనతో పాటు వారసత్వానికి గౌరవం కోరుకుంటున్నారని అన్నారు.

## మంత్రులపై వార్తలు రాసేముందు
# నా వివరణ తీసుకోండి




**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా:జనవరి 18:** సింగరేణిలో బొగ్గు స్కామ్ అని విలేకరులు వార్తలు రాస్తున్నారని, క్యాబి నెట్ మంత్రులపై వార్తలు రాసేముందు ఒకసారి తన వివరణ కూడా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వంపై కొంతమంది అసత్య ప్రచారం చేస్తూ, టెండర్ల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేక్షంగా, పరోక్షంగా కుంభకోణం జరిగిందని కొన్ని వార్తా పత్రికలు రాయడం పట్ల ఆక్షేపించారు. సింగరేణి బొగ్గు మాయ మైందని అంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజా ప్రభుత్వంలో అవకతవకలకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారం చేస్తూ మారీచుడు, శు క్రాచార్యుడు బలపడడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏదులాపూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కోల్ మైనింగ్ టెండర్‌ను అనుభవం ఉన్న కంపెనీకే కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి టెండర్ విషయంలో అణాపైసా అవినీతికి కూడా ఆస్కారం లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వాన్ని ఎలాగైనా బద్నాం చేయాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాల ద్వారా బీఆర్ఎస్ నేతలు బలపడేలా చేయొద్దని మీడియా యాజమాన్యాలకు సూచించారు. మీడియా వారి మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలని అన్నారు. మీరు కొట్టుకుంటే కొట్టుకోండి తప్ప మా మంత్రులను బద్నాం చేయొద్దని కోరారు. మీడియాకు వివరణ ఇచ్చేందుకు తాను ఎప్పుడైనా సిద్ధంగా ఉంటానని తెలిపారు. తమ మంత్రులపై వార్తలు వస్తే తన గౌరవానికి భంగం కలిగినట్లేనని చెప్పారు. మంత్రులందరూ సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు.

## నర్సింగ్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్: జనవరి 18:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఇటీవలే 1,257 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రి యను పూర్తిచేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు 2,322 నర్సింగ్ పోస్టుల భర్తీకి సంబ ంధించిన మెరిట్ లిస్టును శనివారం విడు దల చేసింది. రాత పరీక్షకు హాజరైన ప్రతీ అభ్యర్థి సాధించిన మార్కులు, ఇతర వివరా లను మెడికల్ బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. మొత్తం 2,322 పోస్టులకు గాను 1-1-5 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. ఈ జాబితాలో ఉన్నవారికి ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 7 వరకు సర్టిఫికెట్‌ల పరిశీలన నిర్వహిం చనున్నారు. అనంతరం ఎంపికైనవారిజా బితాను విడుదల చేయనున్నారు.

## రాజధాని విషయంలో వైఎస్ జగన్ వ్యాఖ్యలపై
# చంద్రబాబు ఆగ్రహం



**తొలి అక్షరం/అమరావతి : జనవరి 18:**సీఎం ఎక్కడుంటే అక్కడే రాజధాని ఉంటుందని వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. విజయవాడలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరిట కాలయాపన చేస్తూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆరోపించారు. బెంగళూరు, ఇడుపులపాయలో ఉంటే అది రాజధాని అవుతుందా అంటూ ప్రశ్నించారు. క్రెడిట్ చోరీ పేరిట చేస్తున్న ఆరోపణలను సైతం తిప్పికొట్టారు. ల్యాండ్, శాండ్, వైన్ వైసీపీ క్రెడిట్, సైబరాబాద్, అమరావతి, కియా, భోగాపురం ఎయిర్‌పోర్టు కూటమి క్రెడిట్ అని అభివర్ణించారు. కొంతమంది రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. తాను కక్ష సాధించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని వెల్లడించారు. నాడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం వాటా కల్పించారని, చదువుకున్న వారికే ప్రాధాన్యత ఇచ్చేవారని తెలిపారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేశామని వివరించారు. త్వరలో ఏపీ అంతటా 700 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అందరికి ఆదర్శనీయమని తెలిపారు.

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల
## నిర్వహణకు కేబినెట్ ఆమోదం



**తొలి అక్షరం/మేడారం :జనవరి 18:** మేడారంలో హరిత హొటల్‌లో సుమారు 2 గంటలపాటు సుదీర్ఘంగా మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పలు అంశాలపై కీలక అంశాలకు మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, ములుగు జిల్లాలో సాగునీరు అందించేందుకు పొట్లపూర్ ఎత్తిపోతల పథకం, గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం సీఎం, మంత్రులు మేడారం ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. కాకతీయులపై కత్తిదూసిన ధీరవనితలు : కేబినెట్ సమావేశాన్ని ఇప్పటి వరకు హైదరాబాద్ దాటి ఎక్కడా ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తొలిసారి హైదరాబాద్‌ను దాటి మేడారంలో కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. అతిపెద్ద గిరిజన జాతర, మేడారం జాతర అని కొనియాడారు. జనాల కోసం కాకతీయులపై కత్తిదూసిన ధీరవనితలు సమ్మక్క, సారక్కలని పేర్కొన్నారు. తాను టీపీసీసీ చీఫ్?గా ఉన్నప్పుడు హాత్ సే హాత్ జోడో యాత్రను ఇక్కడి నుంచే ప్రారంభించినట్లు గుర్తుకుచేశారు. సమ్మక్క-సారక్కల ఆశీర్వాదంతోనే హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతమైందన్నారు. ఇద్దరు ఆడబిడ్డల నేతృత్వంలో సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లు వైభవంగా జరుగుతున్నాయని, ఉత్తరాదిలో కుంభమేళా తరహాలో దక్షిణాదిలో సమ్మక్క-సారక్క జాతర జరుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మేడారం పనులు చేసినందుకు తన జన్మ ధన్యమైందని పేర్కొన్నారు. ఎవరేమనుకున్నా తకు సంబంధం లేదని మంచి పని చేసేటప్పుడు అంటూనే ఉంటారని అన్నారు. ఇద్దరు ఆడబిడ్డల నేతృత్వంలో సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లు వైభవంగా జరుగు తున్నాయని, ఉత్తరాదిలో కుంభ మేళా తరహాలో దక్షిణాదిలో సమ్మక్క-సారక్క జాతర జరుపుతున్నామని సీఎం తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్‌ను
# బొందపెట్టాలి



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా, జనవరి 18:**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీని తెలంగాణలో లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న కేసీఆర్‌ను తరిమికొట్టాలని హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ హయాంలో పేదలను ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. పేదలను ఇబ్బందులకు గురిచేసిన బీఆర్ఎస్ దిమ్మలు కూలగొట్టాలని పిలుపునిచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి. ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మద్దులపల్లిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మోసం చేశారు. బీఆర్ఎస్ హయాంలో పేదవాడికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని నమ్మించి మోసం చేశారని సీఎం ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకున్నామని.. కాంగ్రెస్ పాలనలోనూ సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. నేడు తమ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ దగ్గర చేశారు. నేడు నందమూరి తారక రామారావు వర్థంతిని స్మరించుకుంటూ.. అందరూ తెలుగు వాళ్లను 'మదరాసీ'లని అంటుంటే ఆత్మగౌరవంతో నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కీర్తించారు సీఎం రేవంత్.

## అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా
# రేవంత్‌రెడ్డి తీరు



**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 18:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. సీఎం గానే కాదు.. హోం మంత్రిగా కూడా ఉన్నావన్న సోయి కూడా లేకుండా బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటావా ? అని ధ్వజమెత్తారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన రాజ్యాంగబద్ధమైన బాధ్యతను మరిచి, అసాంఘిక చర్యలు, నేరాలను ప్రోత్సహించేలా మాట్లాడటానికి కనీసం సిగ్గనిపించడం లేదా..? అని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం (ఎక్స్) వేదికగా ట్వీట్ పెట్టారు. సీఎం మైండ్ బ్లాక్. లా అండ్ ఆర్డర్ నిర్వాహణలో పదేళ్ల పాటు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణలో నేడు అరాచక పర్వానికి ద్వారాలు తెరిచే వారు రాజ్యమేలడం తెలంగాణకు పట్టిన దరిద్రమని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెలనిండా గులాబీ జెండాపై చెక్కుచెదరని అభిమానాన్ని చూసి.. ముఖ్యమంత్రి మైండ్ బ్లాక్ అయినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. రెండేళ్లలోనే అట్టర్ ఫ్లాప్ పాలనతో పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి పూర్తిగా మతిభ్రమించిందని.. ఈ రోజు ఖమ్మం సభ సాక్షిగా తేలిపోయిందని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే ఆగమేఘాల మీద కేసులు పెట్టి, అరెస్టులు చేసే పోలీసు శాఖ, రాష్ట్ర డీజీపీ.. ఈ రోజు ముఖ్యమంత్రి చేసిన తీవ్రమైన వ్యాఖ్యలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు

## పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం రోగాల బారిన ప్రజలు



**తొలి అక్షరం/నార్నూర్: జనవరి 18:** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలేపూర్, చిత్తగూడ గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వీధులలో డ్రైనేజీ లేకపోవడంతో మురుగు ఏరులై పారుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడవాల్సి వస్తుంది. పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టకపోవడంతో వీధులలో చెత్తాచెదారంతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. మురుగు నిల్వ ఉన్న ప్రదేశాలు దోమలకు నిలయంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. మురుగు నీరుతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లుగా ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించిన దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు చుట్టపు చూపుగా వచ్చి చూసి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ చల్లినా దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ లను నిర్మించి విధులను శుభ్రంగా ఉంచేలా చూడాలని కోరుతున్నారు.

## చర్లపల్లికి దారేది ఇప్పటికీ పూర్తవని రహదారుల విస్తరణ పనులు



**తొలి అక్షరం/హైదరాబాద్: జనవరి 18:** ఒకప్పుడు చర్లపల్లి స్టేషన్ చుట్టుపక్కల నివాస గృహాలు, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు తప్ప మరేవీ కనిపిం చేవి కావు. టెర్మినల్‌గా మార్చిన ఏడాది కాలంలో ఆ ప్రాంతం అనూహ్య వృద్ధిని సాధించింది. నివాస గృహాలు, రెస్టారెంట్లు, వసతి గృహాలుగా మారిపోయాయి. వందలాది మంది ఆటోవా లాలు, క్యాబ్‌లకు ఉపాధినిస్తోంది. ప్రయాణికులు పెరగడంతో అటు ఆర్టీసీకి, ఇటు దక్షిణ మధ్య రైల్వేకు ఆదాయం పెరుగు తోంది. అంతా బాగానే ఉన్నా టెర్మినల్‌కు రాకపోకలు సాగించేలా రహదారుల విస్తరణ అంశం కొలిక్కి రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని పనులు చేపడితేనే సికింద్రాబాద్ తరహాలో ఈ స్టేషన్ అభివృద్ధి చెందే అవకాశాలు కన్పిస్తున్నా యి. ఏటా రూ. 256 కోట్ల ఆదాయం : ఎంఎంటీఎస్, ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లన్నీ కలిపి 76 ఆగుతుండగా, 26 రైళ్లు ఇక్కడి నుంచే ప్రారంభమవుతున్నాయి. ఏటా రూ. 256 కోట్ల ఆదాయం వస్తోందని అధికారులు తెలిపారు. రోజూ 30 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా దక్షిణ మధ్య రైల్వేకి రూ. 70 లక్షలు (రోజూ) ఆదాయం వస్తోంది. గూడ్స్ రైళ్ల ద్వారా రూ. 48-50 కోట్లు, స్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్లీపింగ్ పాడ్‌ల ద్వారా ఏటా రూ. 5లక్షలు వస్తోంది. ప్రతిపాదనలివీ :40 కిలోమీటర్ల పరిధిలో ప్రయాణికులు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకునేలా రెండు మార్గాలున్నాయి. మహాలక్ష్మినగర్ నుంచి ఉన్న 40 అడుగుల పాతరోడ్డును 80 అడుగుల మేర, చర్లపల్లి టెర్మినల్ ముఖ ద్వారం నుంచి ఐవోసీఎల్ రోడ్‌ను కలుపుతూ 100 అడుగుల మరో రోడ్డు విస్తరించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులు సర్వేలు చేశారు. మహాలక్ష్మినగర్ రోడ్డు విస్తరణకు రూ. 15కోట్ల విలువైన ఆస్తులను తొలగించాలని గుర్తించారు. ఈ మేరకు మార్కింగ్ చేశారు. 100 అడుగుల రోడ్డు విస్తరణలో 80% భూములను అటవీశాఖ నుంచి, 20% చర్లపల్లి పారిశ్రామికవాడ నుంచి సేకరించాల్సి ఉంది. ఇదే అంశంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో స్పందించింది. రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు రూ. 35 కోట్లు ఖర్చవుతాయని జీహెచ్ఎంసీ అంచనా వేసింది. స్టేషన్ ముందుభాగంలోని భూమిని సేకరించి ప్రధాన ద్వారాలు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పార్కింగ్ కేంద్రాలు, బస్టాండు, ఆటోస్టాండ్‌ల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. స్టేషన్ వెనక వైపు కొన్ని ఇళ్లను తొలగించి 80అడుగుల రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఇలా మహాలక్ష్మినగర్ నుంచి ఉన్న 40 అడుగుల పాత రోడులో ఇళ్లు, షెడ్లు, నిర్మాణాల తొలగింపునకు కాలనీవాసులు సుముఖంగా లేరు. టెర్మినల్ ముఖద్వారం దక్షిణం వైపు రహదారి విస్తరణ కోసం ఐవోసీఎల్, బీపీసీఎల్ మధ్య ఉన్న అటవీ భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు 14 పరిశ్రమలను అక్కడి నుంచి తరలించాలని నిర్ణయించారు. భూమి అప్పగించాలని అటవీశాఖను టీజీఐఐసీ కోరగా అంగీకరించింది. గతేడాది జనవరి 4న 8.23 ఎకరాల భూమిని అటవీశాఖ అప్పగించిందని ఐలా అధికారులు తెలిపారు. ఈ టెర్మినల్లో అన్ని సౌకర్యాలు ఉన్నా : ఈ చర్లపల్లి టెర్మనల్? భవనంలో ప్రయాణికలకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆరు ఎస్కలేటర్లు, ఏడు లిఫ్ట్‌లు, ఆరు బుకింగ్ కౌంటర్లు, పురుషులు, మహిళలకు వేర్వేరు వెయిటింగ్ హాళ్లు, హైక్లాస్ వెయిటింగ్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్?లాంటివి ఎయిర్? పోర్టలలో ఎలాగైతే ఉంటాయో అలా వసతులను నిర్మించారు. మొదటి అంతస్తులో కెఫెటేరియా, రెస్టారెంట్, శౌచాలయాల వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అందుకే ప్రజలు కూడా ఈ స్టేషన్?కు? రావడానికే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. దాంతో రహదారి పనులు పూర్తవకపోవడంతో, ఈ టెర్మినల్‌కు రాకపోకలు సాగించేలంటే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

## హైదరాబాద్‌కు తిరుగు పయనం పై ట్రాఫిక్ ఆంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్ :జనవరి 18:** సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి ఏపీలోని సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణం అవుతున్నారు. హైదరాబాద్? - విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల, పెద్ద కాపర్తి వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కొర్లపహడ్, పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు హైవే పై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. టోల్ ప్లాజా వద్ద సాధారణ రద్దీ : ఆంధ్రప్రదేశ్?లోని గుంటూరు నుంచి హైదరాబాద్?కు ప్రయాణించే వాహనాలను గుంటూరు, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. మాచర్ల, నాగార్జునసాగర్, పెద్దవూర, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తున్నారు. నల్గొండ, మార్రిగూడ బైపాస్, మునుగోడు, నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ మళ్లింపు చేపట్టారు. విజయవాడ నుంచి వచ్చే భారి వాహనాలను కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. ప్రస్తుతం పంతంగి టోల్ ప్లాజా వద్ద సాధారణ రద్దీ మాత్రమే ఉంది. రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి : దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా భర్త, కుమారుడికి స్వల్ప గాయాల య్యాయి. నల్లండ జిల్లాలోని మల్కాపురం వద్ద విజయవాడ - హైదరాబాద్? జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్?లోని గుర్రంగూ డకు చెందిన దంపతులు పి.దుర్గ (25), ఆమె భర్త, కుమారుడు స్కూటీపై చెరువుగట్టులోని శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. ఆదివారం ఉదయం తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుకనుంచి స్కూటీని ఢీ కొట్టింది. దీంతో వారు కింద పడ్డారు. ఉన్న దుర్గ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. గాయాలపాలైన ఆమె భర్త, కుమారుడిని ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సంక్రాంతి రద్దీతో ఆర్టీసీకి కాసుల వర్షం



**తొలి అక్షరం/హైదరాబాద్ :జనవరి 18:** సంక్రాంతి పండుగ సీజన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కు కాసుల వర్షం కురిపించింది. ఈ ఏడాది సంక్రాంతి సెలవు లకు తోడు డబుల్ వీకెండ్ శని, ఆదివారాలు కలిసి రావడంతో హైదరాబాద్‌లోని ఉద్యోగులు, విద్యార్థులు రికార్డు స్థాయిలో సొంత ఊళ్లకు పయనమయ్యారు. ప్రయాణి కుల రద్దీని ముందే పసిగట్టిన ఆర్టీసీ యాజమాన్యం పక్కా ప్రణా ళికతో వ్యవహరించడం వల్ల కేవలం ఐదు రోజుల్లోనే సంస్థ గల్లా పెట్టె నిండిపోయింది. అధికారిక లెక్కల ప్రకారం.. ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవలం ఐదు రోజుల్లోనే టికెట్ విక్రయాల ద్వారా ఆర్టీసీకి ఏకంగా రూ. 67.40 కోట్ల ఆదాయం లభించింది. అంటే సగటున రోజుకు రూ. 13.48 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. సాధారణ రోజులతో పోలిస్తే ఇది అత్యంత ఎక్కువ ఆదాయం. పండుగ రద్దీని తట్టుకునేందుకు ఆర్టీసీ ఏకంగా 6,431 ప్రత్యేక బస్సులను నడిపింది. ఈ స్పెషల్ సర్వీసుల వల్లే రోజుకు అదనంగా రూ. 2.70 కోట్ల చొప్పున ఆదాయం సమకూరింది. ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీకి భయపడి, సురక్షితమైన ప్రయాణం కోసం సామాన్య జనం ఆర్టీసీ బస్సులకే జై కొట్టడం సంస్థకు కలిసొచ్చింది. మరోవైపు, పండుగ ముగిసిన తర్వాత ప్రజలు తిరిగి భాగ్యనగరానికి చేరుకునేందుకు కూడా ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసింది. నేడు, రేపు కూడా అదే స్థాయిలో ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి, తెలంగాణ జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే ప్రయాణికుల కోసం ప్రధాన జంక్షన్లలో పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఎప్పటిక ప్పుడు బస్సుల లభ్యతను తెలియజేసేలా సిబ్బం దికి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆర్టీసీకి ఈ సంక్రాంతి తెచ్చిన లాభాలు పెద్ద ఊరటనిచ్చాయి. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ.. జీరో టికెట్ల రీయింబర్స్‌మెంట్, పండుగ రద్దీ వల్ల పెరిగిన పెయిడ్ ప్రయాణికుల సంఖ్య సంస్థకు ఆర్థిక బలాన్ని చేకూర్చింది. ఇదే జోష్‌తో రానున్న కాలంలో రిన్ని ఆధునిక బస్సులను ప్రవేశపెట్టాలని రవాణా శాఖ భావిస్తోంది.

## పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఎన్టీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్ :జనవరి 18:** ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేశారని ఆయన కుమారుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆ ర్ ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని తదిత రులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి అంజలి ఘటించారు. అనం తరం బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ సినీ, రాజకీ య ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరమని, అవి ఎన్టీఆర్‌లో ఉండేవని బాలకృ ష్ణ అన్నారు. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారని చెప్పారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారని గుర్తుచేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారని చెప్పారు. టీడీపీని స్థాపించి సంచలనం సృష్టించారని, కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చేయూత అందించారన్నారు. నేను తెలుగువాడిని అని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారని చెప్పారు. పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఎన్టీఆర్ అని బాలకృష్ణ అన్నారు. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా అమల వుతున్నాయని చెప్పారు. ప్రజల వద్దకు పాలనను చేరువచేశా రన్నారు. తెలుగు గంగ, గాలేరు నగరి లాంటి ప్రాజెక్టులు తీసుకొ చ్చారని, ఆయన స్ఫూర్తిని టీడీపీ కొనసాగిస్తోందని బాలకృష్ణ చెప్పారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని కొనియా డారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు.

## సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటయ్యే వరకు ఉద్యమిస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్: జనవరి 18:** సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటయ్యే వరకు ఉద్యమిస్తాం అని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తామంటే చేసుకోమన్న పోలీసులు ముందు రోజు రాత్రి అనుమతి నిరాకరించారన్నారు. ర్యాలీకి రాకుండా అడుగడుగునా అడ్డుకున్నారని ఆరోపించారు. భయానక వాతావరణం సృష్టించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మన నిరసన తెలపడంలో విజయవంతం అయ్యామన్నారు. 220 సంవత్సరాల చరిత్ర కలిగిన సికింద్రాబాద్ మన అస్తిత్వం, ఆత్మగౌరవం. సికింద్రాబాద్ కార్పోరేషన్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. న్యాయస్థానం నుండి అనుమతి పొంది ఫిబ్రవరి మొదటి వారంలో వేలాదిమంది తో ర్యాలీ నిర్వహిస్తాం. ఇదే స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దాం అన్నారు. ఆందోళనకు మద్దతు తెలిపిన పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మందుబాబులకు అలర్ట్ మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతే వైన్స్ ఓపెన్




**తొలి అక్షరం/మునుగోడు : జనవరి 18:** మునుగోడు నియోజకవర్గంలో మద్యం విక్రయాలపై విధిస్తున్న ఆంక్షల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్థానిక ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మునుగోడులోని తన కార్యాలయంలో మద్యం వ్యాపారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటికే అమలులో ఉన్న మద్యం షాపుల వేళల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని.. ఆరోగ్యకరమైన సమా జం కోసం వీటిని కచ్చితంగా పాటించాలని ఆయన ఆదేశిం చారు. కొత్త సమయపాలన నిబంధనలు. ప్రజల ఆరోగ్యం, ఉదయ ం పూట మద్యం సేవించే అలవాటును అరికట్టడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కొన్ని కఠిన నిబంధనలను గుర్తు చేశారు. మధ్యాహ్నం ఒంటి గం) దాటిన తర్వాతే మద్యం దుకాణాలు తెరవాలి. సాయంత్రం 6 గంటల తర్వాతే పర్మిట్ రూములలో మద్యం సేవించేందుకు అనుమతించాలి. ఉదయాన్నే మద్యం విక్రయించి సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేయవద్దని వ్యాపారులను కోరారు. మద్యం వ్యాపారం కేవలం లాభాల కోసమే కాకుండా. సామాజిక బాధ్యతతో కూడి ఉండాలని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యసనానికి బానిస కాకుండా చూసేందుకు గ్రామాల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రమాదాల నివారణకు పోలీసుల సహకారంతో తనిఖీలను మరింత ముమ్మరం చేయనున్నట్లు వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సానుకూల స్పందన. మునుగోడులో అమలు చేస్తున్న ఈ మద్యం నియంత్రణ పద్ధతులపై ఇతర ప్రాంతాల నుంచి కూడా విశేష స్పందన లభిస్తోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సంపాదన కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టవద్దని.. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా వ్యాపారులు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే షాపులపై లైసెన్సుల రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిర్ణయం వల్ల నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని. గొడవలు తగ్గుతాయని స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## లేగ రామ్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీజేపీ యువ నాయకులు



**తొలి అక్షరం/జనగామ జిల్లా జనవరీ 18:** పాలకుర్తి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే క్యాండిడేట్ లేగ రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పెద్దవంగర మండల అధ్యక్షుడు భాస్కర చారి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మండల అధ్యక్షుడు భాస్కర చారి మాట్లాడుతూ లేగా రామ్మోహన్ రెడ్డి గారు నిత్యం ప్రజల శ్రేయస్సుకై పోరాటం చేసేవారని, బిజెపి సిద్ధాంతాన్ని తూచ తప్పకుండా ప్రజల్లో చేరవేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నారని, యువత అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అని, ఇలాంటి నాయకుడు పాలకుర్తి నియోజకవర్గం లో ఉండడం మన అదృష్టమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అవుతాపురం గ్రామ యువ నాయకుడు సాయి ప్రసన్న చారి, BJYM మండల అధ్యక్షుడు సందీప్ కుమార్, గణేష్ ,కిరణ్, వంశీ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రాష్ట్రంలో దారుణ ఘటన కేవలం రూ.22 కోసం తన ప్రాణ స్నేహితుడిని చంపేశాడు




**తొలి అక్షరం/మెదక్ జిల్లా : జనవరి 18:** చేగుంట మండలంలో చిన్న కారణంతో ఒక నిండు ప్రాణం బలికావడం స్థానికంగా కలకలం సృష్టించింది. కేవలం 22 రూపాయల బాకీ విషయంలో తలెత్తిన గొడవ ఒక వ్యక్తి హత్యకు దారితీసింది. పండుగ పూట మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి చేసిన ఈ దారుణం అనంతసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ సిరాజ్ , మహేశ్ కుమార్ వర్మ బతుకుదెరువు కోసం మెదక్ జిల్లాకు వలస వచ్చారు. వీరు చేగుంట మండలంలోని అనంతసాగర్ గ్రామంలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వీరు కలిసి మద్యం సేవించారు. ఈ క్రమంలో గతంలో ఇవ్వాల్సిన 22 రూపాయల బాకీని తిరిగి ఇవ్వాలని మహేశ్ కుమార్ వర్మ సిరాజ్‌ను కోరాడు. ఈ చిన్న విషయం కాస్తా ఇద్దరి మధ్య పెద్ద వివాదంగా మారింది. విచక్షణ కోల్పోయిన మిత్రుడు.. మద్యం మత్తులో ఉన్న మహేశ్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. ఇద్దరి మధ్య మాటా మాటా పెరగడంతో మహేశ్ ఒక్కసారిగా సిరాజ్ పై దాడి చేశాడు. సిరాజ్ తలను సమీపంలోని చెట్టుకు బలంగా కొట్టడమే కాకుండా.. పక్కనే ఉన్న ఒక భారీ బండరాయితో తలపై బాదాడు. ఈ దాడిలో సిరాజ్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రాణ స్నేహితుల్లా ఉండాల్సిన వారు కేవలం రూ. 22 బాకీ కోసం ఇలా గొడవపడి ప్రాణాలు తీసుకోవడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.. ఘటన గురించి సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ హత్య చేసినట్లు మహేశ్ కుమార్ వర్మ పోలీసుల ఎదుట ఒప్పుకున్నాడు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వలస కూలీల మధ్య ఇలాంటి ఘర్షణలు పెరగడంపై పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్



- ఉమ్మడి వరంగల్ జిల్లా టీడీపీ,ఎఐఎన్టీఆర్ అభిమాన సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జనవరి18:** నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా,ఆల్ ఇండియా ఎన్టీఆర్ అభిమాన సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,పేదల పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి ఈగ మల్లేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈగ మల్లేశం మాట్లాడుతూ...ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించాయన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడని ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు.రెండు రూపాయలకు కిలో బియ్యం,మండల వ్యవస్థ పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకు రావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం ఈగ మల్లేశం అన్నారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా టిఆర్ఎస్ అధినేత,తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కేసిఆర్ కు ఎన్టీఆర్ జయంతి,వర్ధంతిని అధికారికంగా జరపమని విన్నవించుకున్నానని, పలుసార్లు కలిసి మెమొరండం ఇవ్వడం కూడా జరిగింది.అయినా వారు పట్టించుకోలేదు.ఎన్టీఆర్ అనేవాడు అందరివాడు. ఒక ప్రాంతానికో ఒక రాష్ట్రానికో సంబంధించిన వ్యక్తి కాదు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉంటే అక్కడ అందరి హృదయాలలో నిండుగా ఉన్నటువంటి వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ప్రజా పాలనతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివారం చారిత్రాతకమైనటువంటి నిర్ణయాన్ని వరంగల్ జిల్లాలో క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించడం దీన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని,చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా ఇది ఉంటుందని వారికి విన్నవించుకుంటున్నా అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో ఎన్టీఆర్ జయంతి వర్ధంతిని అధికారికంగా చేపట్టే విధంగా క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు అశోక్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ వెలగందల రవీందర్ గుప్తా, పోతరాజు అనిల్ కుమార్,కందుకూరి నరేష్,కొంగర ప్రభాకర్,అనిశెట్టి సతీష్,కమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,ప్రసాదు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి యువ శక్తి.. పాలనకు కొత్త దిశ

- ఎస్విఎస్ఎస్ సన్మానంతో మరింత వెలుగొందిన అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్
- ప్రజల నమ్మకమే తన బలం : సర్పంచ్ శోభన్
- యువ నాయకత్వంతో గ్రామాభివృద్ధిపై భారీ అంచనాలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 18:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి గ్రామంలో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన మలిశెట్టి శోభన్ కు ఎస్విఎస్ఎస్ (శ్రీ వివేకానంద సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల విశ్వాసంతో గ్రామ పాలన బాధ్యతలు చేపట్టిన యువ సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి, ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బాణాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి చాంద్ మాట్లాడుతూయువ వయస్సులోనే సర్పంచ్‌గా ఎన్నికవడం సామాన్య విషయం కాదని, గ్రామ ప్రజలు శోభన్‌పై పెట్టుకున్న ఆశలు ఎంతో ఉన్నాయని అన్నారు. అయ్యగారిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే శక్తి, సామర్థ్యం శోభన్‌కు ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు.సన్మాన స్వీకరణ అనంతరం సర్పంచ్ మలిశెట్టి శోభన్ మాట్లాడుతూతనను నమ్మి సర్పంచ్‌గా ఎన్నుకున్న అయ్యగారిపల్లి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధే తన జీవిత లక్ష్యమని, పేదలు, మధ్యతరగతి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల శ్రేయస్సు కోసం రాజీ లేని సేవ అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుగా ఎన్నికైన పడిదెల కరుణాకర్, మామిడి కిరణ్, తండా సంపత్ లను కూడా సంఘం శాలువాలతో ఘనంగా సన్మానించింది.కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు పెద్దబోయిన రవి, పాయిరాల ప్రభాకర్, గంధసిరి సోమయ్య, యాకన్నలతో పాటు ఎస్విఎస్ఎస్ సంఘం బాధ్యులు, సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రామన్నపేట పట్టణంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 18:** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు , పేదల పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రామన్నపేట పట్టణంలో ఏరియా హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.టిడిపి రామన్నపేట మండల నాయకులు ఎం ఫజల్ బత్తుల సత్తయ్య మాట్లాడారు. ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్ర్యాలు లభించాయన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే , తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం , ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని , తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎం ఫజల్ బత్తుల సత్తయ్య పోచబోయిన మల్లేశం గారు ఉప్పల ప్రభాకర్ ఉప్పల సత్యనారాయణ గంజి వీరయ్య కట్ట మహేందర్ ఎండి సువియాన్ లింగస్వామి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది

# రాజుల కొత్తపల్లిలో సేవామూర్తి ఆర్.ఎం.పి సోమయ్య సతీమణి ఇక లేరు

- గ్రామ వైద్యుడి సేవల్లో వెన్నంటే నిలిచిన ధర్మపత్ని ఇకలేరు - శోకసంద్రంలో రాజుల కొత్తపల్లి
- పేదలకు అండగా, ఇంటికి దీపమై వెలిగిన మమతానురాగాల ప్రతిరూపానికి అశ్రునివాళి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 18:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎంతోమంది ప్రాణాలను కాపాడే డాక్టర్ సోమయ్య సేవలకు వెన్నుముకగా నిలిచిన ఆయన సతీమణి మృతి చెందడం గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. సోమయ్య చేసే నిరంతర వైద్య సేవల్లో పాలుపంచుకుంటూ, రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించిన ఆమె మంచితనం వెలకట్టలేనిది. ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ఆపదలో ఉన్నవారికి ధైర్యాన్ని నూరిపోసిన ఆమె వ్యక్తిత్వం అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఈ విషాద వార్త విన్న వెంటనే గ్రామ ప్రజలంతా ఆమె నివాసానికి చేరుకుని, ఆ పుణ్యమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కన్నీటి వీడ్కోలు పలికారు. నిస్వార్థమైన మంచితనంతో బతికిన ఆమె జ్ఞాపకాలు రాజుల కొత్తపల్లి చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోని ముద్ర. మనసులో నిలిచిపోతాయి

# స్వార్ధ రాజకీయాల కోసమే మాపై వేటు.. సస్పెండ్ వెనక్కి తీసుకోవాలి

- కాంగ్రెస్ బహిష్కృత నేతలు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకట్ రెడ్డి, కోడూరు వెంకన్న



**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి: 17:** మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నాయకులు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకటరెడ్డి, కోడూరు వెంకన్న, లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో కర్ణం లింగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి కక్ష సాధింపు చర్యనని కేవలం కొందరు నేతల తమ సొంత ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో మాడుగులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు పోటీ చేసే అవకాశంకల్పించగా మంత్రి నిర్ణయానికి విరుద్ధంగా ప్రస్తుత సర్పంచ్ ఆరూరి నరేష్ నామినేషన్ వేయడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాను పోటీ నుండి వైదొలికి అరూరి నరేష్ కుసంపూర్ణ మద్దతు ప్రకటించడమేకాకుండా వ్యక్తిగతంగా రూ .లక్ష రూపాయలు ఖర్చు చేసి గెలిపించడం జరిగిందన్నారు. ఓడ ఎక్కినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దిగాక బోడ మల్లయ్య అన్న రీతిలో స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్ ల ప్రవర్తన ఉందని పిల్లుట్ల బక్కయ్య ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భం గా పార్టీ ఇచ్చిన డబ్బులను కొందరు తమ వద్దనేఉంచుకొని కాలయాపన చేస్తుండగా లెక్కలు చెప్పమని ప్రశ్నించి నందుకే పొమ్మనలేక పొగబెట్టినట్లు తమపై సస్పెండ్ నాటకం ఆడుతున్నారన్నారు. గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించిన నాయకులపై ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమపై కావాలనే కొందరు స్వార్ధ పరులు జట్టుగా ఏర్పడి తమకు కోరగాని కొయ్యగా మారామనే నేపంతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం అనైతికమన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశామనే ఆరోపణలను ఖండించారు. దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి తమను సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి మారే మండల కేంద్రానికి చెందిన కట్టా సిద్దార్థ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకుల ను బహిష్కరించడం అన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నుండి తమను బహిష్కరిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# సన్మానం కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 18:** ఎంప్లాయిస్ అసోసియేషన్ నీర్నెముల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి , ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, పాలకవర్గానికి ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యులు బండ జగన్ మోహన్ రెడ్డి కూతురు బండ సౌమ్య ల్యాబ్ టెక్నీషియన్‌గా , ఎంబీబీఎస్ పూర్తి చేసిన తిరుగుడు మమత మల్లికార్జున్ కూతురు తిరుగుడు సాయి హర్షిత, ముత్యాల లింగయ్య రాణి కూతురు ముత్యాల దివ్య, నెర్లకంటి యాదయ్య కూతురు నెర్లకంటి అఖిలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత చెడు అలవాట్లు వైపు వెళ్లకుండ సన్మార్గంలో నడవాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్న ఊరికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్, తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, నాగటి సోములు, నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య తదితరులు పాల్గొన్నారు

# చలో ఖమ్మం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 18:** రామన్నపేటఖమ్మం జిల్లాలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతోత్సవాల ముగింపు బహిరంగ సభకు రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ ఆధ్వర్యంలో భారీ సంఖ్యతో పార్టీ శ్రేణులు బయలుదేరినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడే వానిదే ఎర్రజెండా అని,ప్రజా సమస్యల్ని తీర్చడంలో ముందుండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.సభకు బయలుదేరిన వారిలో జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి కళ్లెం రామచంద్రు,రామన్నపేట పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు శివరాత్రి సమ్మయ్య, రైతు సంఘం అధ్యక్షులు ఊట్కూరి కృష్ణ,ఏనుతుల రమేష్,ఊట్కూరి భగవంత,బాలగోని మల్లయ్య, గంగాపురం యాదయ్య,గంగాపురం వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, సుదర్శన్, శంకర్, సదానందం,కడయ్య, అంజయ్య,నరసింహ చారి,పెండెం రవి,అందే పాండు,కళ్లెం యాదగిరి,గొరిగే శంకరయ్య,ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

- చికిత్స నిమిత్తము నల్లగొండ హాస్పటల్‌కు తరలింపు
- ప్రభుత్వమే ఆదుకోవాలి

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 18 :** కోమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల శంకరయ్య తండ్రి పాపయ్య వృత్తిలో భాగంగా శనివారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కుతుండగా మధ్యలో కాలు జారీ కింద పడటం తో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న చుట్టుపక్కల వారు హుటాహుటిన రామన్నపేట ఏరియాఆస్పత్రికి తరలించ గా తీవ్ర గాయాలు అయినందునా నల్లగొండ హాస్పటల్ కు తరలించడం జరిగింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది. కానీ ఇంటికి పెద్ద దిక్కు అయిన గీత కార్మికుడు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం రోడ్డున పడింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# యాట నర్సిరెడ్డి చాలా బాధాకరం

**- దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 18:** నకిరేకల్ పట్టణ కేంద్రానికి చెందిన కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ యాట నర్సింహా రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి లిఅంతిమ యాత్రలో పాల్గొన్న.. దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## లావుడియా వాగ్య నాయక్ తండాలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 18:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని లావుడియా వాగ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని దేవనాయక్ తండా లో ఇందిరా మహిళ శక్తీ చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య బజు మిట్టు,ఉపసర్పంచ్ బోడా భీమానాయక్,పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు బల్గూరి నరేష్ రెడ్డి గారి మాతృమూర్తి మరణం



**తొలి అక్షరం:వలిగొండ, జనవరి, 18:** తెలుసుకొని వారి పార్థివ దేవానికి నివాళులర్పించిన మొగిలిపాక అభివృద్ధి ప్రదాత శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్,గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్,వార్డు సభ్యులు గంట భాస్కర్,పబ్బు శిరీష బాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జడిగే గోపాల్,మచ్చ నవీన్,బీమనబోయిన మచ్చేందర్,సింగం మహేష్,గుండెపురి ఉపేందర్,పబ్బు మహేష్,షేక్ అజిత్,జక్కుల అమరేందర్ పాల్గొన్నారు

## వివాహ రిసెప్షన్‌కి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**- నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సయ్యద్ షమీమ్ కుమారుల వివాహ రిసెప్షన్ కి హాజరై వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మండల మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్,ఎండి అన్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామాలయ కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, కేవీ రామచంద్ర రెడ్డి, ఎండి అఫ్జల్ షేక్, పాషా,తదితరులు పాల్గొన్నారు

# ప్రాణం పోసే వైద్యుడికి ప్రాణమైన తోడు దూరం: రాజుల కొత్తపల్లిలో విషాద మేఘాలు!

**● డాక్టర్ సోమయ్య సేవల్లో సగభాగమై, ఊరి జనం పాలిట 'అమ్మ'గా నిలిచిన మాతృమూర్తి కన్నుమూత ● వచ్చిన వారికి ఆకలి తీర్చి, గుండె నిండా ధైర్యాన్ని నింపిన అపర అన్నపూర్ణ ఇకలేరు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 18:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి నేడు ఒక గొప్ప ఆశ్రయాన్ని కోల్పోయింది. ఎంతోమందికి పునర్జన్మ ప్రసాదించిన ధన్వంతరి, డాక్టర్ సోమయ్య సేవల్లో సగభాగమై, ఆయన ప్రతి అడుగులో నీడలా నిలిచిన ఆయన ధర్మపత్ని మరణం గ్రామస్థుల గుండెలను పిండేస్తోంది. డాక్టర్ సోమయ్య రోగుల ప్రాణాలు కాపాడితే, ఆయన వెనుక ఉండి ఆ రోగుల కుటుంబాలకు ఆత్మీయతను పంచిన గొప్ప ఇల్లాలు ఆమె. వారి ఇంటి గడప తొక్కిన వచ్చిన ప్రతి ఒక్కరిని సొంత బిడ్డల్లా భావించి, ఆప్యాయంగా పలకరిస్తూ.. వారు పడుతున్న బాధను తన మాటలతో సగం దూరం చేసేవారు.ఆమె మరణంతో ఆ ఇంటి ముంగిట ఆత్మీయత ఆవిరైపోయింది. "డాక్టర్ మందు ఇస్తే.. అమ్మ ఇచ్చే మాట మాకు ప్రాణం పోసేది" అంటూ గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. వైద్యుడి భార్యగా కాకుండా, ఊరి మొత్తానికి ఒక పెద్ద మల్ల నానమ్మల అమ్మమ్మగా పెద్ద దిక్కులా, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన ఆమె వ్యక్తిత్వం వెలకట్టలేనిది. మంచితనానికి నిర్వచనంగా జీవించిన ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె పంచిన మమకారం, ఆ ఆప్యాయత రాజుల కొత్తపల్లి మట్టిలో, ప్రతి మనిషి జ్ఞాపకంలో నిరంతరం సజీవంగానే ఉంటుంది.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం: బిజెపి అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 18:** రామన్నపేట మండలంలోని నిధానపెల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విచ్చేసి



జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నీ గ్రామాలలో ప్రజలు ఆదరిస్తున్నారని ప్రతి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లనే గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని గ్రామపంచాయతీలకు నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్లోనే వేయడం జరుగుతుంది. అలాగే మన రాష్ట్రంలో కూడా ఎన్నో మౌలిక వసతులు రోడ్లు కాలువలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్కటి నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లనే అభివృద్ధి చెందుతుంది అని రాబోయే రోజులలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపిని అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్ ఏలే చంద్రశేఖర్ మాదురి ప్రభాకర్ రావు యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు పల్లపు దుర్గయ్య రాపోలు రమేష్ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ బట్టి రమేష్ కార్యదర్శులు గన్నెబోయిన మధు రేపాక లింగస్వామి బాత్క నరేష్ శనగొండ మల్లికార్జున చారి మద్దెలపూరి ఐలయ్య భువనగిరి వెంకటేష్ పోసబోయిన మాధవ్ చల్ల కార్తీక్ రెడ్డి నడిగోటి సురేష్ బూతు అధ్యక్షులు శివాజీ పండుగ అశోక్ ఆగు లింగస్వామి సల్ల లాలయ్య సల్ల సైదులు గజ్జి వెంకటేష్ కొండ నవీన్ కొండ గౌతం మరియు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అస్తవ్యస్తంగా గ్రామ డ్రైనేజీ వ్యవస్థ.. నరకప్రాయంగా మారిన వీధులు!

**● డ్రైనేజీ వ్యవస్థ.. పట్టించుకోని అధికారులు**







**తొలి అక్షరం/మాదుగులపల్లి/జనవరి:18:** మాదుగులపల్లి మండలం నార్కెట్పల్లి–అద్దంకి ప్రధాన రహదారిపై మేజర్ గ్రామపంచాయతీ ఒకటిగా కుక్కడం గ్రామపంచాయతీ. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమైనది. పట్టించుకోని అధికారులు గత కొంతకాలం నుండి డ్రైనేజీ కాలువలు పూడిపోవడంతో కాలనీలో ఉన్నటువంటి ఇండ్లలోకి నీరు ప్రవహిస్తుంది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నిలిచిపోవడంతో ఆ ప్రాంతం అంత దుర్వాసన వెదజల్లుతుంది. దోమల బెడద పెరిగి రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన గురవుతున్నారు. అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీలో డ్రైనేజీ విషయంలో అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీ కాలువను శుభ్రం చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతున్నారు. మురుగు గుంటలుగా వీధులు. ప్రజల ప్రాణాలతో చెలగాటం..! డ్రైనేజీ నిర్వహణలో అధికారం నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో కాలువలు పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాథుడు లేడు. రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీటిలోని ప్రజలు రాకపోకలు సాగించాల్సి వస్తుంది. చిన్నపాటి వర్షం వస్తే చాలు, ఇళ్లల్లోకి మురుగునీరు చేరుతుంది. ప్రజలు పన్నులు సక్రమ కడుతున్న కనీస సౌకర్యాలు కల్పించడంలో యంత్రాంగం విఫలమైందని స్థానికులు విమర్శిస్తున్నారు. డ్రైనేజీ సమస్య వల్ల చిన్నారులు వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకై అవగాహనా ర్యాలీ



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 18:** స్థానిక రామన్నపేట పట్టణ కేంద్రంలో వినూత్నంగా ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు విషయమై పట్టణంలోని అన్ని వర్గాల వారికి అవగాహన గురించి ఆదివారం యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉదయం పాత బస్టాండులోని శ్రీ చెన్నకేశవ ఆలయ ప్రాంగణం నుండి సుభాష్ సెంటర్ వరకు పాదయాత్రగా బయలుదేరి పట్టణ కేంద్రం రహదారి మార్గం గుండా శివాజీ మహారాజ్ కి జై అనే నినాదాలతో గర్జించుకుంటూ దిగ్విజయంగా శివాజీ విగ్రహ అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత భారీ ఎత్తున తరలివచ్చి ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర సుభాష్ సెంటర్ కు చేరుకున్న అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రానున్న ఫిబ్రవరి నెల 19వ తారీఖు వరకు శివాజీ మహారాజ్ విగ్రహానికి సంబంధించిన శంకుస్థాపన పనులను ప్రారంభించుకొని, జూన్ నెలలో శివాజీ మహారాజ్ పట్టాభిషేకం కార్యక్రమ సమయానికి విగ్రహ స్థాపన ఏర్పాట్లను పూర్తిచేసుకుని అదే రోజున పట్టాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామని, అందుకోసం హిందూ బంధువులందరూ తమ సహకారంను అందించి ఈ వినూత్న గొప్పకార్యానికి తమ వంతుగా ప్రోత్సాహకాన్ని అందించాలని వారు కోరారు. అందరూ కూడా తమ సొంత పని అనుకుని స్వతహాగా ముందుకు వచ్చి ఈ కార్యం లో పాల్గొనాలని మరియు ప్రతి ఒక్కరి సలహాలను సూచనలను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ధర్మబద్ధంగా హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి, పాలించిన వ్యక్తిని కీర్తించడం అనే అవకాశం తమకు రావడం గొప్ప వరమని యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 20వ వార్డు కౌన్సిలర్ బరిలో బీసీ యువనేత శ్రీధర్ వర్మ సై

**● ప్రజల ఆశీర్వాదమే నా బలరౌ గెలుపుతో సేవ చేసి రుణం తీర్చుకుంటా...**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 18:** షాద్‌నగర్ మున్సిపాలిటీలో రానున్న ఎన్నికల నేపథ్యంలో 20వ వార్డు కౌన్సిలర్‌గా బరిలోకి దిగుతున్నట్లు బీసీ యువనేత శ్రీధర్ వర్మ స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదాలే తన రాజకీయ ప్రయాణానికి బలమని, గెలుపొందితే సేవతోనే ప్రజలకు రుణం తీర్చుకుంటానని ఆయన భావోద్వేగంగా ప్రకటించారు. నిస్వార్థ సామాజిక సేవలతో ఇప్పటికే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న శ్రీధర్ వర్మ, మనసున్న మహారాజుగా పేరు తెచ్చుకున్నారు. పదవి లేకున్నా ప్రజల సమస్యలపై ముందుండి పోరాడిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. **సేవే లక్ష్యం,, రాజకీయమే సాధనం** సామాజిక స్పృహతో అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన శ్రీధర్ వర్మ, బీసీల చైతన్యం కోసం ఎన్నో సమావేశాలు, చర్చలు నిర్వహించారు. వెనుకబడిన వర్గాల్లో అవగాహన పెంచి, హక్కుల సాధనకు బాటలు వేసిన యువనాయకుడిగా గుర్తింపు పొందారు. విద్య, పరిజ్ఞానాన్ని ఆయుధంగా చేసుకుని సమాజంలోని సమస్యలకు మార్గదర్శకుడిగా నిలిచిన ఆయన, చేసిన సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సమాజ కార్యకర్త అవార్డు ను కూడా అందుకున్నారు. కరోనా సమయంలో 400కు పైగా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు తనవంతు సహాయ సహకారం అందిస్తూ... సేవ అంటే మాటలు కాదని, కార్యరూపమేనని నిరూపించారు. శ్రీధర్ వర్మ కుటుంబానికి సామాజిక సేవల నేపథ్యం ఉంది. ఆయన తల్లిదండ్రులు కూడా ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. గతంలో ఆయన తల్లి వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి కేవలం తొమ్మిది ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారని గుర్తు చేస్తూ, ఈసారి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చేసి చూపిస్తా...పదవి కోసం కాదు. ప్రజల కోసం బరిలోకి దిగుతున్నాను. ఇప్పటివరకు పదవి లేకున్నా ఎన్నో సేవలు చేశాను. అవకాశం ఇస్తే 20వ వార్డును అభివృద్ధిలో ముందుండేలా చేస్తా అంటూ శ్రీధర్ వర్మ ధీమా వ్యక్తం చేశారు. సమర్థవంతమైన, సేవాభావం కలిగిన నాయకుడిని ఎన్నుకునే బాధ్యత ప్రజలదేనని పేర్కొంటూ, నిరంతరం ప్రజాసేవకు అంకితమైన వ్యక్తిని గెలిపిస్తే వార్డు అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందనే అభిప్రాయాన్ని పలువురు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

# గోపరాజుపల్లి పోస్ట్ ఆఫీస్ ఎత్తివేతకు యత్నం ఉద్యమం తప్పదని హెచ్చరించిన స్థానికులు: సంగిశెట్టి దేవదాస్



**తొలి అక్షరం:వలిగొండ, జనవరి 18:** వలిగొండ మండలం పరిధిలోని గోపరాజుపల్లి లో ఉన్న పోస్ట్ ఆఫీస్ ఎత్తివేసేందుకు అధికారులు నిర్ణయించడం పట్ల వలిగొండ మాల మహానాడు నాయకులు సంగిశెట్టి దేవదాసు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తీసుకోకపోతే భారీ ఉద్యమము చేపట్టక తప్పదని హెచ్చరించారు . దాదాపు 40 సంవత్సరాల నుండి గ్రామంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్. ఈ పోస్ట్ ఆఫీస్ లో అనేకమంది ఖాతాదారులు ఉన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పొందేందుకు ఈ కార్యాలయం పై పూర్తిగా ఆధారపడి ఉన్నారని దేవదాసు అన్నారు. గోపరాజు పల్లి గ్రామం నుండి ఇప్పుడు కొత్తగా పోస్ట్ ఆఫీస్ ను ఇక్కడ నుండి ఎత్తివేయడానికి కుట్రలు చేయడం ఏమిటని ప్రశ్నించారు .ప్రజలకు కీలకమైన ఈ పోస్ట్ ఆఫీస్ ను యధావిధిగా కొనసాగాలని తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఉద్యమం చేపడతారని గ్రామ ప్రజలు హెచ్చరించారు .అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు..

# షాద్‌నగర్ నియోజకవర్గంలో రూ.10 కోట్ల అభివృద్ధి పనులు

**● బ్రిడ్జిలు, బీటీ రోడ్లు, లింక్ రోడ్లకు భారీ నిధుల మంజూరు ● త్వరలో పనులు ప్రారంభం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 18:** షాద్‌నగర్ నియోజకవర్గంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగల సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో కీలకమైన రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాలకు ఈ నిధులు కేటాయించినట్లు తెలిపారు. పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్టు స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. హెచ్ఎండిఏ నిధులతో కొత్తూరు మండలంలో తిమ్మాపూర్ రైల్వే బ్రిడ్జి నుంచి గూడూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిందని, అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కనీస మరమ్మతులు కూడా చేపట్టలేదని ఆయన విమర్శించారు. రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా రూ.5.75 కోట్లతో ఈ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా నానాజ్‌పూర్ నుంచి ప్రకాశ్ గౌడ్ మెయిన్ రోడ్డుకు కలిపే డబుల్ రోడ్డుకు హెచ్ఎండిఏ, విఆర్ నిధులు కలిపి రూ.8 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.పాటిగడ్డ ప్రాంత ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, వారు పండించిన ధాన్యాన్ని తరలించేందుకు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని పాటిగడ్డ హై లెవల్ బ్రిడ్జి నాణ్యమైన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. అలాగే కొందుర్గు మండలంలో ఆగిర్యాల నుంచి కొల్లూరు వరకు లింక్ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభించనున్నామని వెల్లడించారు.భారీ ఎత్తున అభివృద్ధి నిధులు మంజూరు కావడంతో నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# ప్రారంభం అయినా ఎంఐఎం కౌన్సిలర్ అభ్యర్థుల దరఖాస్తులు


**● ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన షాద్నగర్ నియోజకవర్గం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు గౌస్ ● దరఖాస్తుకు 20 వ తేది చివరి రోజు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 18:** షాద్ నగర్ మున్సిపాలిటీ లో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎంఐఎం ( మజ్లిస్ ఇత్తేహదూల్ ముస్లిమిన్) పార్టీ తరపున పోటీ చేసేందుకు షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఆసక్తిగల నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఐఎం పార్టీ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గౌస్ తెలిపారు.ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ఎంఐఎం పార్టీ ఆఫీస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి ప్రారంభమైన ఈ దరఖాస్తుల ప్రక్రియ 20 వ తారీఖు వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ మున్సిపాలిటీ లోని ఒకటవ వార్డులో ఎంఐఎం పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు తెలిసిన విషయమే. షాద్ నగర్ పట్టణం లోని 1 వ వార్డు నుండి నన్ను రెండు సార్లు కౌన్సెలర్ గా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఒకటవ వార్డు ప్రజలకు నేనెప్పటికి ఋణ పడి ఉంటానని అన్నారు. ఒకటవ వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయని ఇంకా కొన్ని పనులు ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి ఒకటవ వార్డు ను అభివృద్ధి లో నెంబర్ వన్ గా చేయడమే తన లక్ష్యం అని అన్నారు.ఈ దరఖాస్తులను ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఫరూక్ నగర్ లో గల ఎంఐఎం పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయదలచిన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని సేవాభావంతో ముందుకు వచ్చి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.**తెరాస ప్రభుత్వం ఉన్నప్పుడు ఏమి చేశారు కో ఆప్షన్‌గా నువ్వు ఎం చేశావో ఎన్ని నిధులు తెచ్చావో చెప్పు : ఎంఐఎం గౌస్ సవాల్** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నువ్వు కో ఆప్షన్ మెంబెర్ గా ఉన్నవుగా మరి ఒకటవ వార్డు కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో ఏమి పనులు చేయించావో చెప్పు ఎన్ని నిధులు ఒకటవ వార్డు కు తెచ్చావ్ ఒకసారి బేరిజు వేసుకొని మాట్లాడాలి. ఏదో ఈరోజు రెండు జేసీబీ లు పెట్టి చెత్త తీయించి నేనేదో చేశానో అని చెప్పడం సరికాదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు ఒకటవ వార్డు కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిధులు ఇవ్వకుండా ఎంత ఇబ్బందులకు గురి చేశారో అందరికి తెలిసిన విషయమే.ఇంటింటికి నల్ల అని చెప్పి ఒక్క నల్ల కూడా ఒకటవ వార్డు లో ఇచ్చారా అది తెలుసుకో అప్పుడు ఎక్కడ పోయారు మీరు. ఒక్క రూపాయి కూడా ఒకటవ వార్డు కు గత ఎమ్మెల్యే గారు ఇచ్చారా చెప్పండి. అయినా మేము ఎక్కడ ఆధైర్యాపడకుండా ఒకటవ వార్డు లో పనులు చేయించాను. ఇప్పటికైనా ప్రగాల్భాలు చెప్పడం కాకుండ అభివృద్ధి కి సహకరిస్తే మంచిది.**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఎల్లప్పుడూ ఋణ పడి ఉంటాం అడిగిన వెంటనే నిధులు ఇచ్చారు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు** పార్టీ లతో సంబంధం లేకుండా ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేము అడిగిన వెంటనే ఒకటవ వార్డుకు 3 కోట్ల నిధులు ఇచ్చారు. వారి సహకారం తో ఒకటవ వార్డులో సీసీ రోడ్లు గాని, అండర్ డ్రైనేజీ పనులు గాని, కరెంటు స్తంబాలు కానివ్వండి వెంటనే పూర్తి చేశాం. వారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నాను.**ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసి అజ్ఞ తో ముందుకు వెలుతాం** ఎంఐఎం అంటే గంగా జమున తహజీబ్ అని హిందూ ముస్లిం అని తేడా లేకుండా అందరిని కలుపుకోపోయే తత్వం మజ్లిస్ పార్టీ సొంతం అని అన్నారు. కులమాతలకు అతీతంగా అభివృద్ధి గురించే మజ్లిస్ పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఒకటవ వార్డు లోని గుండు గేరి లో దేవాలయం కు మట్టిని పోసి దానిని శుభ్రపరిచామని అన్నారు.ఈ మీడియా సమావేశం లో సి. శివకుమార్, మొహమ్మద్ యూసుఫ్, సలీం, ఇంతియాజ్ బాబా, వాహేద్ హుస్సేన్, మొహమ్మద్ ఇలియాజ్, మొహమ్మద్ ఈసాక్, మొహమ్మద్ ఖాజా మైను, షేఖ్ గౌస్, ఫరూక్, మొహమ్మద్ అసిఫ్, మొహమ్మద్ ఆక్సిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ ఒక పేరు కాదు, తెలుగు హృదయ స్పందన యుగానికొక్కడు

**● అఖిల భారత నందమూరి ఫ్యాన్స్ సంఘ నాయకులు దేసూ లక్ష్మణ్**








**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 18:** వరంగల్ జిల్లా నెక్కొన మండల పరిధిలోని పనికర గ్రామం నుండి జనవరి 18 కాలం ఆగకపోయినా,తెలుగు నేల కాసేపు నిశ్శబ్దంగా నిలిచిన రోజు.నందమూరి తారక రామారావు దేహం విడిచినా,ఆత్మ మాత్రం ప్రజల మధ్యే మిగిలిపోయింది.వెండి తెరపై దేవుడై దిగిన ఆయన,వీధి రాజకీయాల్లో ప్రజల దేవుడయ్యాడు."తెలుగువాడి ఆత్మగౌరవం" అనే పదానికిరక్తం పోసిన నాయకుడు ఎన్‌టీఆర్.రాజకీయాలు అంటే పదవులని నమ్మిన రోజుల్లో,ప్రజలే రాజులని నేర్పిన విప్లవం ఆయనది.పేదవాడి చేతిలో అన్నం,స్త్రీకి హక్కు,రైతుకు భరోసా– ఇవి నినాదాలు కాదు అతని పాలనలో పలికిన జీవన శబ్దాలు.ఆయన వేసిన రాజకీయ బాటలోనేనేటి అనేక నాయకులు అడుగులు వేశారు.వేరే దారుల్లో నడుస్తున్నా,ఆ మొదటి అడుగు మాత్రంఎన్‌టీఆర్ చూపిన దారిలోదే.ఈ రోజు ఆయన వర్ధంతి కాదు,తెలుగు జాతి తలెత్తిన రోజు.ఎన్‌టీఆర్ చరిత్ర కాదొౌకాలానికి ఎదురుగా నిలిచినప్రజాస్వామ్య స్వరం.నివాళి కాదు ఇదిమరచిపోలేని కృతజ్ఞత. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అఖిల భారత నందమూరి ఫ్యాన్స్ సంఘాల నాయకులు దేసూ లక్ష్మణ్ నాంచర్ల లక్ష్మణాచారి, కాశ బోయిన మల్లయ్య,రాములు, కాశ బోయిన వెంకన్న, ఎం నరసింహారెడ్డి,గరికపాటి రాంగోపాల్,కొత్త వీరారెడ్డి,ఎస్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్



**తొలి అక్షరం/కొడకండ్ల జనవరి 18 :** రానున్న ఎంపీటీసీ--జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ట్రాజజ ఉపాధ్యక్షులు పాలకుర్తి ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ఈ రోజు కొడకండ్ల మండలం చెరువు ముందు తండా గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురేష్ నాయక్ మాట్లాడుతూ చెరువు ముందు తండా గ్రామంలో సర్పంచ్ ను మరియు వార్డ్ మెంబర్లను గెలిపించుకున్న తండా గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు అలాగేరానున్న ఎంపీటీసీ--జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మరియు పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని వారు సూచించారు.ఈ నేపథ్యంలో సర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు, గ్రామ యువజన నాయకులు, మహిళా నాయకులు అందరూ సమిష్టిగా సమన్వయంతో పనిచేసి, ప్రజా ప్రభుత్వంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన పేద ప్రజలకు చేరవేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ధరావత్ తుకారం. ఉపసర్పంచ్ ధరావత్ నరసింహ. గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావత్ రవి నాయక్, వార్డ్ మెంబర్లు, కొడకండ్ల మండల పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్ ,దేశ గాని నాగరాజు, కొడకండ్ల మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, నీలి బండ తండా సర్పంచ్ రాకేష్ నాయక్, మాజీ సర్పంచ్ ధరావత్ సునీత–యాకు, మాజీ మెంబర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా, యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి ప్రగతి కాంతులు..

**రూ.2.90 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు..**

**షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 18:** మున్సిపాలిటీలకు ప్రగతి వెలుగులు తెచ్చేందుకు రూ.2.90 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో పట్టణంలోని ఒకటవ వార్డులో రూ. 42 లక్షలతో రెండు సిసి రోడ్లు, రెండవ వార్డులో రూ. లక్షతో కాలువ నిర్మాణం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మీదుగా సిసి రోడ్డు, 9వ వార్డులో 35 లక్షలతో సిసి రోడ్డు, పదో వార్డులో 15 లక్షలతో మరో సిసి రోడ్డు, 14 18 వార్డుల్లో 31 లక్షలతో రెండు సిసి రోడ్లు, 22వ వార్డులో పది లక్షలతో మరో సిసి రోడ్డు, 27వ వార్డులో ఏడు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి వెంటనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, అగునూరు విశ్వం, రఘు నాయక్, అగునూరు బస్వం, అందే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా NSUI ప్రెసిడెంట్ యాకేష్ నాయక్ జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/కొడకండ్ల జనవరి 18 :** మండలం లోని GB తండాలో NSUI ప్రెసిడెంట్ గుగులోత్ యాకేష్ నాయక్ జన్మదినోచవం సందర్భంగా గ్రామస్తులు, యువకులు ఘనంగా వేడుకలను నిర్వహించి యాకేష్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషులు యాకేష్ నాయక్‌కు శాలువాలు , పూలబోకులతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తండా అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే యాకేష్ నాయక్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ తండా అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో మరింత కృషి చేయాలని పలువురు కోరారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ యువకులు , గ్రామ పెద్దలు పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

# యువత అన్ని రంగాలలో రాణించాలి: బొల్లోజు రవి కుమార్



**తొలి అక్షరం/పెద్ద వంగర జనవరి 18:** మండలంలోని అవతపురం గ్రామంలోని యువతకు అన్ని వేళల అందుబాటులో ఉంటానని మొదటి వార్డ్ మెంబర్ బొల్లోజు రవి కుమార్ అన్నారు.నేడు తన వార్డ్ లోని యువకులకు క్రికెట్ కి సంబంధించిన బ్యాట్స్ మరియు బాల్స్ ను అందించటం జరిగింది. యువత అన్ని రంగాలలో ముందు ఉండాలి అని, నేటి యువతకి ఎడ్యుకేషన్ తో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యం అని ప్రతి ఒక్క పేరెంట్ కూడా వారి పిల్లల ను క్రీడా రంగం లో కూడా ప్రోత్సహించాలి అని కోరారు.యువతకి ఎడ్యుకేషన్ , గేమ్స్ లో మరియు గ్రామ ప్రజలకు మరియు నా మొదటి వార్డ్ సభ్యులకు అన్ని వేళలో అందుబాటులో ఉంటూ నా యొక్క సేవలను అందిస్తాయి అని తెలియచేశారు .ఈ కార్యక్రమంలో లో రాపాక సురేష్, బెల్లంకొండ దిలీప్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

# జూనియర్ విద్యార్థిపై సీనియర్లు ర్యాగింగ్ కొట్టి, జుట్టు కత్తిరించాలని బలవంతం




**డెహ్రాడూన్:** జూనియర్ విద్యార్థిపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అతడ్ని కొట్టడంతో పాటు జుట్టు కత్తిరించాలని బలవంతం చేశారు. బాధిత విద్యార్థి ఫిర్యాదుతో కాలేజీ ర్యాగింగ్ నిరోధక కమిటీ దర్యాప్తు చేపట్టింది. ఆ సీనియర్ విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఈ సంఘటన జరిగింది. ప్రభుత్వ దూన్ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు.కాగా, 2024, 2023 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు బెల్టులు, చెప్పులతో తనను కొట్టి హింసించినట్లు 2025 బ్యాచ్ మెడికల్ విద్యార్థి ఆరోపించాడు. కాలేజీ ప్రాంగణం బయటకు తనను తీసుకెళ్లారని, తన ఇష్టానికి విరుద్ధంగా జుట్టు కత్తిరించమని బలవంతం చేశారని, తనను బయట పడుకోబెట్టారని, తనను వేధించారని జనవరి 13న ఫిర్యాదు చేశాడు.మరోవైపు ఆ మెడికల్ కాలేజీకి చెందిన ర్యాగింగ్ వ్యతిరేక కమిటీ చర్యలు ప్రారంభించింది. ర్యాగింగ్, శారీరక వేధింపులకు పాల్పడిన సీనియర్ విద్యార్థుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసింది. ర్యాగింగ్ ఆరోపణలు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాలేజీ యాజమాన్యం తెలిపింది. ఆ విద్యార్థులను సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. వారి తల్లిదండ్రులకు లేఖ ద్వారా సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది.

# ట్రంప్ మమల్ని నట్టేట ముంచేశారు ఇరాన్‌లో జనాగ్రహం

**ఇరాన్ :**పాలకులకు వ్యతిరేకంగా గళమెత్తిన వేల మంది ఇరాన్ ప్రజలు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమను మోసం చేశారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌అబశ్రీశ్రీలో ప్రభుత్వ మార్పుపై గంపెడాశ పెట్టుకున్న వారు ట్రంప్ తాజా ప్రకటనతో తాము నిస్సహాయులుగా మిగిలిపోయామని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారుతమను అణచివేస్తున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి వ్యతిరేకంగా ఇరానియన్లు కొంతకాలంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. వీరందరికీ తాను మద్దతుగా ఉంటానని ట్రంప్ ఇటీవల ప్రకటించారు. వారిపై ఈగ వాలితే తాను రంగంలోకి దిగుతానని ఇరాన్ పాలకులను హెచ్చరించారు. దీంతో, ఉద్యమకారులు రెట్టించిన ఉత్సాహంతో తమ నిరసనలను కొనసాగించారు. త్వరలో సాయం అందుతుందన్న ట్రంప్ ప్రకటనతో ప్రాణాలకు తెగించి మరీ ప్రభుత్వ దళాలకు ఎదురు నిలిచారు. కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. అయినా కూడా, ఏదోక రోజు అమెరికా సైన్యం రంగంలోకి దిగి ఖమేనీ నుంచి తమకు విముక్తి కలిగిస్తుందన్న ఆశతో ఉద్యమాన్ని కొనసాగించారు.మరోవైపు, ఇరాన్ ప్రభుత్వం మాత్రం నిరసనలపై ఉక్కుపాదం మోపింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. భారీ



స్థాయిలో భద్రతా దళాలను మోహరించి నిరసనలను కర్కశంగా అణచివేసింది. ఈ క్రమంలో స్నైపర్లు, మెషీన్ గన్స్‌తో కూడా ప్రభుత్వ దళాలు దాడులు జరిపాయన్న వార్తలు కలకలం రేపాయి. నిరసనకారులు మాత్రం వెనక్కు తగ్గలేదు. ప్రాణాలకు తెగించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు.ఇంతలో ట్రంప్ నుంచి ఊహించని ప్రకటన రావడంతో వారంతా హతాశులైపోయారు. నిరసనకారులపై ప్రతీకారం తీర్చుకోబోమని తనకు ఇరాన్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇరాన్ ప్రజలు కోరుకుంటున్నట్టు అమెరికా సైన్యం రంగంలోకి దిగదని పరోక్ష సంకేతాన్ని ఇచ్చారు. ఈ ప్రకటన ఇరాన్ జనాలకు శరాఘాతంగా మారింది. అమెరికాను నమ్ముకుని ప్రాణాలకు తెగించి చివరకు దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయామని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'ఈ ఘర్షణల్లో 15 వేల మంది సమిధ లయ్యారు. ఇందుకు ట్రంప్‌యే బాధ్యుడు. తాము సిద్ధంగా ఉన్నామన్న ట్రంప్ ప్రకటన చూసి వేల మంది నిరసన బాటపట్టారు. అమెరికా ప్రభుత్వం ఇరాన్ పాలకులతో ఏదో ఒప్పందం చేసుకున్నాకే మమ్మల్ని ఇలా మోసం చేసింది. ట్రంప్ ప్రకటన మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. తమను పిచ్చోళ్లను చేసి, వాడుకుని వదిలేశారని అనేక మంది భావిస్తున్నారు. దారుణంగా మోసపోయామని ఆవేదన చెందుతున్నారు' అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారి పేర్కొన్నారు.కొందరు మాత్రం ట్రంప్ చర్యలను సమర్థించారు. ఇరాన్ ప్రభుత్వంపై పైచేయి సాధించేందుకే అమెరికా ఇలా వ్యూహాత్మకంగా వెనకడుగు వేసిందని అంటున్నారు. అయితే, ప్రస్తుతానికి మాత్రం నిరసనలకు అనుకోని బ్రేక్ పడిందని, మునుపటి ఊపు భవిష్యత్తులో మళ్లీ చూస్తామో లేదో తెలియదని నిర్వేదం వ్యక్తం చేశారు.

# దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత భారీగా పడిపోయింది




**ఢిల్లీ :** రాజధాని వ్యాప్తంగా దట్టమైన పొంగ మంచు పరుచుకోవడంతో ఎదురుగా ఉన్నవేవీ కానరాని పరిస్థితి వచ్చింది. దీంతో పలు రైళ్లు, విమానాల ప్రయాణాలు వాయిదాపడ్డాయి. నేటి ఉదయం 7:30 గంటల సమయంలో ఢిల్లీలో వాయునాణ్యత సూచీ ఏక్యూఐ 439కు చేరింది. కాలుష్యం కట్టడి కోసం ఢిల్లీ అధికార యంత్రాంగం జీఆర్ఏపీ-4 నిబంధనలను శనివారం నుంచి అమలు చేస్తోంది.ఢిల్లీలోని సఫ్దర్ గంజ్‌లో దట్టమైన పొగమంచు కారణంగా విజిబులిటీ పూర్తిగా తగ్గిపోయింది. పాలమ్ ప్రాంతంలో 100 మీటర్లకు మించి దూరంలో ఉన్నవేవీ కనిపించని పరిస్థితి నెలకొందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దట్టమైన పొగ మంచు కారణంగా ఎయిర్ ఇండియా, ఇండిగో సహా పలు ఎయిర్‌లైన్స్ విమాన జర్నీలను వాయిదా వేశాయి. ఈ విషయంపై కస్టమర్లను కూడా అప్రమత్తం చేశాయి. తమ విమానం ఎప్పుడు బయల్దేరుతుందనేది ఒకసారి చెక్ చేసుకుని ఎయిర్‌పోర్టులకు రావాలని సూచించాయి. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 35 శాతం విమాన ప్రయాణాలు ఆలస్యం అవుతున్నాయి.అయితే.. ఈ పరిస్థితి ప్రస్తుతం క్రమంగా కుదురుకుంటోందని ఢిల్లీ ఎయిర్‌పోర్టు ఉదయం 8 గంటల సమయంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. ఉత్తర భారతంలో ఢిల్లీతోపాటు బరేలీ, లఖ్నవూ, కుషీనగర్‌లలోనూ దృశ్య మాన్యత పూర్తిగా తగ్గిపోయింది. ఇక అమృత్‌సర్, గోరఖ్‌పూర్‌లలో 100 మీటర్ల దూరంలో ఉన్నవీ కనిపించే పరిస్థితి లేదని ఐఎమ్‌డీ తెలిపింది. ప్రయాగ్‌రాజ్‌లో 200 మీటర్ల దూరంలో ఉన్నవీ కనిపించనంతగా పొగ మంచు అలుముకుందని పేర్కొంది.పొగ మంచు కారణంగా రైళ్ల సర్వీసుల్లోనూ అంతరాయం ఏర్పడింది. రాజధాని, దురంతో, గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ వంటి అనేక రైళ్లు ఆలస్యంగా బయలుదేరనున్నాయి.

# ఉత్తరాఖండ్‌లో 364 ఏళ్ల మహిళ, 248 ఏళ్ల పురుషుడు- ప్రభుత్వ రికార్డుల్లో విస్తుపోయే నిజాలు

**ఉత్తరాఖండ్ :** ప్రభుత్వ రికార్డుల్లో నమ్మశక్యం కాని విచిత్రాలు వెలుగు చూశాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం అక్కడ ఒక మహిళ వయసు ఏకంగా 364 ఏళ్లు. మరో వ్యక్తి వయసు 248 ఏళ్లు. వీరిద్దరూ ఇప్పటికీ బతికే ఉన్నారని, ప్రభుత్వ పథకాలు తీసుకుంటున్నారని రికార్డులు చెబుతున్నాయి. పంచాయతీరాజ్, కుటుంబ రిజిస్టర్లలో జరిగిన ఈ భారీ అవకతవకలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5,000 మందికి పైగా వ్యక్తులు 100 ఏళ్లు దాటినట్లు, వారు ఇంకా జీవించే ఉన్నట్లు రికార్డుల్లో నమోదైంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'దేవభూమి ఫ్యామిలీ స్కీమ్ను కింద డేటాను వడపోస్తుండగా ఈ నకిలీ భాగోతం బయటపడింది.రికార్డుల్లో ఉన్న 'అమరులు' వీరేఅధి కారులు సేకరించిన గణాంకాల ప్రకారం, చమోలి జిల్లాకు చెందిన గంగా దేవి వయసు రికార్డుల్లో 364 ఏళ్లుగా ఉంది. ఉధమ్ సింగ్ నగర్‌కు చెందిన అజిత్ నారాయణ్ వయసు 248 ఏళ్లు. తెహ్రీ గర్వాల్‌కు చెందిన రూప్ దేవి వయసు 181 ఏళ్లు. పౌరీ గర్వాల్‌లోని మజేడా గ్రామానికి చెందిన చంద్రా దేవి వయసు



164 ఏళ్లు. ఇలా వందల ఏళ్లు దాటిన వారు ఏకంగా 5 వేల మంది ఉన్నారు. అయితే ప్రభుత్వ పథకాల లబ్ధి కోసమే జనం ఇలా తప్పుడు లెక్కలు రాపిస్తున్నారని ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్. మీనాక్షి సుందరం వెల్లడించారు.పథకాల కోసం 'జనాభా' గారడీఅధికారులు జరిపిన విచారణలో ఆసక్తికర విషయాలు తెలిశాయి. ఒక్కో పథకానికి జనం ఒక్కో రకమైన లెక్కలు చెబుతున్నారు. ఆహార భద్రత పథకం కింద రేషన్ సరుకులు మనిషికి ఇన్ని కిలోల చొప్పున ఇస్తారు. అందుకే ఎక్కువ రేషన్ పొందడానికి కుటుంబంలో ఎక్కువ మంది ఉన్నట్లు చూపిస్తారు. చనిపోయిన వారి పేర్లు తొలగించరు. పెళ్లయి అత్తారింటికి వెళ్లిపోయిన ఆడపిల్లల పేర్లు కూడా ఇక్కడే ఉంచుతున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (ఇల్లు) కింద లబ్ధి పొందడానికి సీన్ రివర్స్ చేస్తున్నారు. తమది చిన్న కుటుంబం అని, ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయామని రికార్డుల్లో చూపిస్తున్నారు. అప్పుడే వేరే ఇంటికి అర్హత వస్తుందని ఇలా చేస్తున్నారు. వృద్ధాప్య పింఛన్లు, అటల్ హౌసింగ్ స్కీమ్ వంటి వాటికి అర్హత పొందడానికి వయసును ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నారు. ముఖ్య మంత్రి సీరియస్, కొత్త స్కీమ్ సిద్ధంపంచాయతీ రాజ్ శాఖ డేటా ప్రకారం ఏ జిల్లాలో ఎంతమంది వందేళ్లు దాటారో చూడండి. పౌరీలో అత్యధికంగా 2,078 మంది ఉన్నారు.భవిష్యత్ తరాలకు సురక్షితమైన రాష్ట్రాన్ని అందించాలి. అందుకే ఈ తప్పుడు లెక్కలను సరిచేయడానికి 'దేవభూమి ఫ్యామిలీ రిజిస్టర్ స్కీమ్ను తీసుకొచ్చాం" అని సీఎం తెలిపారు.


# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై ఆ మెసేజ్

**లఖ్‌నవూ:** టాయిలెట్‌లో దొరికిన ఒక చిన్న టిష్యూ పేపర్ ముక్క కలకలం సృష్టించింది. ఆకాశ మార్గంలో ఉన్న విమానాన్ని అర్ధాంతరంగా కిందకు దించేలా చేసింది. ఆదివారం ఉదయం దిల్లీ నుంచి బాగ్‌డోగ్రాకు వెళ్తున్న ఇండిగో విమానంలో ఈ హైడ్రామా జరిగింది. విమానం గాల్లో ఉండగా, వాష్‌రూమ్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై 'విమానంలో బాంబు ఉంది' అని రాసి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలెట్లు, సిబ్బంది క్షణం కూడా ఆలస్యం చేయకుండా పైలట్లు విమానాన్ని ఉత్తర్?ప్రదేశ్ రాజధాని లఖ్?నవూకు మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.విమానం గాల్లో ఉండగా సిబ్బందిలో ఒకరు టాయిలెట్‌కు వెళ్లారు. అక్కడ ఒక టిష్యూ పేపర్‌పై పెన్నుతో రాసిన రాతలు కనిపించాయి. 'విమా నంలో బాంబు ఉంది' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. అది చూడ గానే సిబ్బంది గుండెలు అదిరిపోయాయి. వెంటనే ఈ విషయా న్ని పైలట్ల దృష్టికి తీసుకెళ్లారు. విమానంలో మొత్తం 237 మంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని భావించి 'ఎమర్జెన్సీ



ప్రోటోకాల్లను అమలు చేశారు.లఖ్‌నవూలో హైటెన్షన్‌ఉదయం 8:46 గంటలకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ)కు ఇండిగో పైలట్ల నుంచి అత్యవసర సందేశం వెళ్లింది. విమానంలో బాంబు ఉందన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దగ్గర్లోని లఖ్‌నవూ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు అనుమతి కోరారు. అధికారులు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉదయం 9:17 గంటలకు లఖ్?నవూలోని చౌదరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం (6ఇ 6650) సురక్షితంగా దిగింది. ల్యాండ్ అవ్వగానే విమానాన్ని ప్రధాన రన్-వే నుంచి దూరంగా ఉన్న 'ఐసోలేషన్ బే'కి తరలించారు.చుట్టుముట్టిన బలగాలువిమానం ఆగీ ఆగుతూనే భద్రతా బలగాలు దానిని చుట్టుముట్టేశాయి. సీఐఎస్ఎఫ్ బలగాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగాయి. అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికులందరినీ అత్యవసరంగా కిందకు దించారు. వారి లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానంలోని ప్రతి మూలను బాంబ్ స్క్వాడ్ జల్లెడ పట్టింది.విమానంలో ప్రయాణిస్తున్న వారి వివరాలను అధికారులు వెల్లడించారు. మొత్తం 237 మంది విమానంలో ఉన్నారు. ఇందులో 222 మంది పెద్దవారు ఉన్నారు. 8 మంది చిన్నారులు ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు పైలట్లు, ఐదుగురు క్యాబిన్ సిబ్బంది ఉన్నారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# భద్రతా దళాలపై ఉగ్రవాదుల కాల్పులు కిష్త్వార్‌లో కొనసాగుతున్న భీకర ఎన్‌కౌంటర్



**జమ్మూ కాశ్మీర్ :** జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో భారత భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతమైన సింగ్‌పూర్‌లో భారత సైన్యం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా, ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. దీంతో వారు ప్రతీకారం తీర్చుకున్నారు. ఆ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీంతో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.చత్రు ప్రాంతంలోని మాండ్రాల్-సింఘురా సమీపంలోని సోనార్ గ్రామంలో ఆదివారం (జనవరి 18) మధ్యాహ్నం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా కాల్పులు ప్రారంభమయ్యాయని ఆర్మీ అధికారులు తెలిపారు. ఆ ప్రాంతానికి అదనపు బలగాలను మోహరించారు. ఇద్దరు లేదా ముగ్గురు ఉగ్రవాదులు ఈ ప్రాంతంలో దాక్కున్నట్లు అనుమానిస్తున్నట్లు భద్రతా వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్రవాదులు జైష్-ఎ-మొహమ్మద్ గ్రూపుతో అనుబంధంగా ఉండవచ్చని భావిస్తున్నారు. స్థానిక పోలీసులు, ప్రత్యేక భద్రతా బలగాలతో కలిసి ఉమ్మడి ఆపరేషన్ సమయంలో ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు చిక్కుకున్నారని తెలిపారు.ఉగ్రవాదుల ఉనికిని గుర్తించిన తరువాత, వారు తప్పించుకోకుండా నిరోధించడానికి భద్రతా దళాలు మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) ఉగ్రవాదుల బృందం ఈ ప్రాంతంలో చిక్కుకున్నట్లు ఆర్మీ వర్గాలు సూచిస్తున్నాయి. అయితే, ఉగ్రవాదుల గుర్తింపునకు సంబంధించి అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆపరేషన్ ముందుకు సాగుతున్న కొద్దీ మరిన్ని వివరాలు వెల్లడిస్తామని భద్రతా సంస్థలు తెలిపాయి.స్థానిక పోలీసులు, సైనిక సిబ్బంది జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. ఎన్‌కౌంటర్ సమయంలో భారీ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాదులు ఏకే-47 రైఫిల్స్, గ్రెనేడ్లు, ఇతర ఆయుధాలతో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. భద్రతా దళాలు డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో ఈ ప్రాంతంపై నిఘా పెంచాయి. సమీప గ్రామాలలో కూడా హెచ్చరిక జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే కిష్త్వార్ అధికార యంత్రాంగం విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది.

# మహారాష్ట్రలో రిసార్ట్ రాజకీయాలు

**ముంబై:** బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికలు ముగిసి ఫలితాలు ఇలా వెలువడ్డాయో లేదో.. అలా ఫైవ్‌స్టార్ హోటల్ రాజకీయాలు మొదలయ్యాయి. కూటమిగా పోటీ చేసినా వెన్నుపోటు పొడుస్తారన్న భయం ఏర్పడటంతో దేశంలోనే అతి పెద్ద కార్పొరేషన్‌పై నాయకత్వ ఆధిపత్యం కోసం ప్రయత్నాలు పారంభమయ్యాయి. కొత్తగా ఎన్నికైన తమ పార్టీ కార్పొరేటర్లందరూ బాంద్రాలోని ఫైవ్‌స్టార్ హోటల్‌కు రావాలని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే ఆదేశించారు.ఇతర పార్టీల వారు తమ కార్పొరేటర్లతో బేరసారాలు జరపకుండా, ప్రలోభాలకు గురి చేయకుండా వారందరినీ తన వద్ద ఉంచుకునేందుకు షిండే ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, శివసేన కలిసి మహాయుతి కూటమిగా పోటీ చేశాయి. అయితే కూటమిలో బీజేపీ తర్వాత 29 సీట్లతో శివసేన అతిపెద్ద పార్టీగా నిలిచింది. తమ పార్టీ సహకారం లేకుండా



బీఎంసీ మేయర్ స్థానం దక్కించుకునే అవకాశం బీజేపీకి లేకపోవడంతో, బీజేపీ సహా ఇతర పార్టీల వారు ఎలాంటి అవకాశం తీసుకోకుండా ఆయన తన పార్టీ కార్పొరేటర్లందరినీ ఐక్యంగా ఉంచాలని ఫైవ్‌స్టార్ హోటల్‌కు వారిని తరలించారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేసింది. ముంబైలో మూడు దశాబ్దాల శివసేన ఆధిపత్యానికి గండిపడింది. రాష్ట్రంలోని 29 కార్పొరేషన్లలో 25 చోట్ల బీజేపీ గెలుపొందింది.ఎన్సీపీకి ఎదురుదెబ్బఈ ఎన్నికల్లో ఎన్సీపీ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. అజిత్‌పవార్ నేతృత్వ ంలోని ఎన్సీపీ, శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్‌పీ) తొలి సారి ఈ ఎన్నికల్లో కలిసి పోటీచేశారు. సంప్రదాయంగా తమకు పట్టున్న ప్రాంతంలో కూడా వీరు ఈ ఎన్నికల్లో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోలేకపోయారు. 24 మున్సిపాల్టీలలో ఎన్సీపీ (ఎస్పీ) కనీసం ఖాతా కూడా తెరవలేక పోయింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైనా స్వల్ప ఊరట లభించింది. రాష్ట్రంలోని నాలుగు మున్సిపాల్టీలలో ఏకైక అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించగా, ఐదు కార్పొరేషన్లలో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. అంతటా మజ్లిస్ పార్టీకి 125 స్థానాలు లభించాయి.

# పొగమంచు వల్ల హృదయ విదారకంగా టెకీ మరణం



**గ్రేటర్ నొయిడా, జనవరి 18:** దట్టమైన పొగమంచు కారణంగా శుక్రవారం రాత్రి గ్రేటర్ నొయిడా సెక్టార్ 150లో జరిగిన దారుణమైన రోడ్డు ప్రమాదంలో 27 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ యువరాజ్ మెహతా మృతి చెందాడు. గురుగ్రామ్‌లోని డన్‌హమ్బీ ఇండియాలో పనిచేస్తున్న యువరాజ్ శుక్రవారం రాత్రి ఆఫీస్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పొగమంచు వల్ల వెలుతురు చాలా తక్కువగా ఉండటం, స్ట్రీట్ లైట్స్ కాంతులు, రిఫ్లెక్టర్లు లేకపోవడం కారణంగా యువరాజ్ తన గ్రాండ్ విటారా ఎస్‌యూవీను షార్ప్ టర్న్ తీసుకుంటుండగా రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజ్ బౌండరీ వాల్‌ను ఢీకొట్టాడు. దీంతో కారు దాదాపు 70 అడుగుల లోతైన నీటితో నిండిన పిట్(కమర్షియల్ ప్రాజెక్ట్ కోసం తవ్విన బేస్‌మెంట్)లో పడిపోయింది.

# ఎన్నికల్లో కొడుకు విజయం మరునాడే తండ్రి మృతి

**మహారాష్ట్ర :** కొడుకు పుట్టినప్పుడు కాదు.. అతడు ప్రయోజకుడు అయినప్పుడే తండ్రికి నిజమైన పుత్రోత్సాహం అంటుంటారు. కొడుకు విజయం కంటే తండ్రికి కావాల్సింది ఇంకేం ఉండదని చెబుతుంటారు. అలాంటి కొడుకు ఎన్నికల్లో గెలవగా.. పుత్రోత్సాన్ని ఆస్వాదించకుండానే.. ఓ తండ్రి అనంతలోకాలకు వెళ్లిపోయారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకుడు, మహారాష్ట్ర మాజీ కేబినెట్ మంత్రి రాజ్ కె పురోహిత్ 70 ఏళ్ల వయసులో ఆదివారం (జనవరి 18) తెల్లవారుజామున కన్నుమూశారు. ముంబైలోని 'బాంబే ఆసుపత్రి'లో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణాన్ని పార్టీ వర్గాలు ధృవీకరించాయి. అయితే ఇటీవల జరిగిన ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన కొడుకు విజయం సాధించడం గమనార్హం.సంతోషం ఎంతో సేపు నిలవలేదు..!రాజ్ కె పురోహిత్ కొడుకు ఆకాశ్ రాజ్ పురోహిత్.. ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 121వ వార్డు నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించాడు. ఆ మరుసటి రోజే రాజ్ కె పురోహిత్ చనిపోవడం.. ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. గెలిచిన ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కాగా, ఆకాశ్ పురోహిత్ విజయాన్ని శుక్రవారం



(జనవరి 16) పార్టీ కార్యకర్తలు కోలాహలంగా జరుపుకున్నారు. కానీ సీనియర్ నేత మరణంతో పార్టీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నాడు రూ. 30 లక్షలకు ఆర్‌సీబీ చెంతకు కట్‌చేస్తే టీమిండియాకు ట్రంప్ కార్డ్



అండర్–19 ప్రపంచకప్ 2026లో భారత యువ జట్టు తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో టీమ్ ఇండియా 18 పరుగుల తేడాతో ) అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో బంతితో మ్యాజిక్ చేసిన విహాన్ మల్హోత్రా హీరోగా నిలిచాడు. ఐపీఎల్ 2026 వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇతడిని కేవలం రూ. 30 లక్షలకే దక్కించుకోవడంతో, విహాన్ ప్రదర్శన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.జింబాబ్వే వేదికగా జరుగుతున్న ఐసీసీ అండర్–19 ప్రపంచకప్‌లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, వర్షం కారణంగా అడ్డంకులు ఎదురైనప్పటికీ 48.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం వర్షం వల్ల బంగ్లాదేశ్ లక్ష్యాన్ని 29 ఓవర్లలో 165 పరుగులుగా నిర్ణయించారు.విహాన్ మల్హోత్రా స్పెల్ -- మ్యాచ్ టర్నింగ్ పాయింట్.బంగ్లాదేశ్ ఒకానొక దశలో 20 ఓవర్లలో 102/2 తో పటిష్టంగా కనిపించింది. వారు విజయం వైపు దూసుకుపోతున్న తరుణంలో, కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే బంతిని విహాన్ మల్హోత్రాకు అందించాడు. తన ఆఫ్–స్పిన్‌తో విహాన్ మ్యాజిక్ చేశాడు.

కేవలం 4 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు.బంగ్లాదేశ్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీసి, గెలవాల్సిన మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు.ఇన్నింగ్స్ చివరిలో అద్భుతమైన క్యాచ్ అందుకోవడమే కాకుండా, తన యార్కర్లతో బ్యాటర్లను కట్టడి చేశాడు.ఆర్సీబీ కుర్రాడి విజయం..!ఐపీఎల్ 2026 వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ 30 లక్షల బేస్ ప్రైస్‌కే కొనుగోలు చేసింది. వేలంలో తక్కువ ధరకే దొరికిన ఈ "మిస్టరీ ఆల్–రౌండరు ఇప్పుడు ప్రపంచ వేదికపై తన సత్తా చాటుతుండటంతో బెంగళూరు అభిమానులు పండగ చేసుకుంటున్నారు. విరాట్ కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టులో విహాన్ వంటి యువ రక్తం చేరడం జట్టుకు అదనపు బలం కానుంది.

బ్యాటింగ్‌లో వైభవ్, అభినవ్ రాణన.కేవలం బౌలింగ్‌లోనే కాకుండా, బ్యాటింగ్‌లో కూడా భారత ఆటగాళ్లు రాణించారు. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (72), అభిజ్ఞాన్ కుందు (80) హాఫ్ సెంచరీలతో జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. బంగ్లాదేశ్ బౌలర్ అల్ ఫహద్ 5 వికెట్లు తీసినప్పటికీ, విహాన్ ధాటికి బంగ్లా బ్యాటర్లు నిలవలేకపోయారు.

# భారత గడ్డపై డారిల్ మిచెల్ అన్ స్టాపబుల్ ప్రపంచంలోనే మొదటి బ్యాటర్ గా రికార్డ్



భారత దేశంలో టీమిండియా పై వన్డేల్లో ఆడుతున్నప్పుడు ఏ బ్యాటర్ కైనా ఒత్తిడి ఉంటుంది. కానీ డారిల్ మిచెల్ మాత్రం ఇక్కడ ఆడుతుంటే తన సొంత ఊరిలో గల్లీ క్రికెట్ ఆడుతున్నంత ఈజీగా రెచ్చిపోతున్నాడు. ఇండోర్ వన్డేలో సెంచరీ పూర్తి చేసిన మిచెల్.. భారత దేశంలో టీమ్ ఇండియాపై వరుసగా ఐదు వన్డే ఇన్నింగ్స్‌ల్లో 50కి పైగా పరుగులు చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ అరుదైన ఘనత ఇప్పటివరకు క్రికెట్ దిగ్గజాలుగా పేరున్న సచిన్, కోహ్లీ లాంటి వారు ఆడే వేదికలపై ఏ విదేశీ బ్యాటర్ కు కూడా సాధ్యపడలేదు. మిచెల్ పరుగుల దాహం 2023 వన్డే వరల్డ్ కప్ నుంచి మొదలైంది. అప్పుడు లీగ్ మ్యాచ్‌లో భారత్‌పై 130 పరుగులు చేసిన మిచెల్, వాంఖడే స్టేడియంలో జరిగిన సెమీఫైనల్‌లో కూడా 134 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఇక ప్రస్తుత సిరీస్‌లో కూడా అదే భీకర ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో 84 పరుగులు, రెండో వన్డేలో అజేయంగా 131 పరుగులు, ఇప్పుడు ఇండోర్‌లో కూడా 106 బంతుల్లో సెంచరీ బాది తన రికార్డును పదిలం చేసుకున్నాడు. వరుసగా 130, 134, 84, 131, 100ం.. ఇవీ భారత గడ్డపై మిచెల్ చివరి ఐదు ఇన్నింగ్స్‌ల గణాంకాలు.. ఇదొక నమ్మశక్యం కాని రికార్డు.న్యూజిలాండ్ దిగ్గజం కేన్ విలియమ్సన్ 2014లో భారత్‌పై వరుసగా ఐదు 50ం స్కోర్లు చేసినప్పటికీ, అవి వేర్వేరు దేశాల్లో జరిగాయి. కానీ భారత్‌లోనే.. భారత బౌలర్లపై వరుసగా ఐదుసార్లు 50 మార్కును దాటిన రికార్డు మాత్రం కేవలం మిచెల్‌కు మాత్రమే దక్కింది. ఓవరాల్‌గా భారత్‌తో జరిగిన చివరి ఏడు వన్డేల్లో మిచెల్ ఏకంగా మూడు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు సాధించడం అతని క్లాస్ బ్యాటింగుకు నిదర్శనం. స్పిన్నర్లను స్వీప్ షాట్లతో భయపెట్టడం, పేసర్లను స్టేడియం వెలుపలికి పంపడం మిచెల్‌కు అలవాటుగా మారిపోయింది.వచ్చే టీ20 వరల్డ్ కప్ 2026కు భారత్ ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో, మిచెల్ ఇలాంటి ఫామ్‌లో ఉండటం భారత మేనేజ్‌మెంట్‌కు పెద్ద ఆందోళనే. పీడకలలా వెంటాడుతున్న మిచెల్ వికెట్ తీయడం భారత బౌలర్లకు ఒక అగ్ని పరీక్షలా మారింది. మిచెల్ ఇన్నింగ్స్ వల్ల కివీస్ జట్టు కష్టాల్లో ఉన్నప్పుడల్లా కొండలా నిలబడి ఆదుకుంటున్నాడు. సింపుల్ గా చెప్పాలంటే.. మిచెల్ ఇప్పుడు కివీస్ జట్టుకు ఒక సూపర్ హీరోలా మారి, భారత బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు.

# '3డీ' ప్లేయర్ నుంచి బ్యాడ్ లక్కోడి వరకు టీమిండియా స్క్వాడ్ ఎంపికలో 5 వివాదాలు ఇవే



భారతదేశంలో క్రికెట్ ఒక మతం. ఇక్కడ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవ లేదు. అయితే, ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలకు జట్టును ఎంపిక చేసే సమయంలో సెలక్టర్లు చేసే కొన్ని నిర్ణయాలు అభిమానులకు, మాజీ క్రికెటర్లకు అస్సలు నచ్చవు. ముఖ్యంగా 2019 వరల్డ్ కప్ సమయంలో అంబటి రాయుడును కాదని విజయ్ శంకర్‌ను ఎంపిక చేయడం సృష్టించిన రచ్చ అంతా ఇంతా కాదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు టీమ్ ఇండియా సెలక్షన్‌లో చర్చనీయాంశమైన ప్రధాన వివాదాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.భారత జట్టులోకి రావడం ఎంత కష్టమో, వచ్చిన తర్వాత సెలక్టర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టం. గత కొన్నేళ్లుగా టీమ్ ఇండియా ఎంపికలో జరిగిన 5 అతిపెద్ద వివాదాలు ఇవే:1. అంబటి రాయుడు వర్సెస్ విజయ్ శంకర్ (2019 వరల్డ్ కప్): భారత క్రికెట్ చరిత్రలో అత్యంత వివాదాస్పద ఎంపిక ఇదే. 2019 ప్రపంచకప్‌కు ముందు నాలుగో స్థానంలో అంబటి రాయుడు అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ, అతడిని కాదని సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ఎంచుకున్నారు. అప్పటి చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ.. విజయ్ శంకర్ '3ఐ ప్లేయర్ల (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ చేయగలడు) అని వ్యాఖ్యానించారు. దీనిపై రాయుడు ఆగ్రహంతో "ప్రపంచకప్ చూడటానికి త్రీడీ గ్లాసెస్ ఆర్డర్ ఇచ్చాను" అంటూ చేసిన ట్వీట్ ఎంచుకున్నారు. అప్పటి చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ.. ట్వీట్ సంచలనం సృష్టించింది. 2. వరుణ్ చక్రవర్తి ఫాస్ట్ సెలక్షన్ అండ్ ఫిట్‌నెస్: ఐపీఎల్‌లో మిస్టరీ స్పిన్నర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వరుణ్ చక్రవర్తిని టీ20 ప్రపంచకప్ కోసం ఎంపిక చేయడం చర్చకు దారితీసింది. అయితే, ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్న అతడిని అనుభవజ్ఞుడైన యుజ్వేంద్ర చాహల్‌ను కాదని ఎందుకు తీసుకున్నారని విమర్శలు వచ్చాయి. టోర్నీలో వరుణ్ ప్రభావం చూపలేకపోవడంతో సెలక్టర్ల నిర్ణయంపై వేలెత్తి చూపారు. 3. ఆయుష్ బదోనిపై సెలక్టర్ల విముఖత: ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఫినిషర్‌గా అదరగొట్టిన ఆయుష్ బదోనిని దేశవాళీ క్రికెట్‌లో లేదా ఇండియా–ఏ పర్యటనలకు ఎంపిక చేయకపోవడంపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. యువ ఆటగాళ్లకు సరైన అవకాశాలు ఇవ్వడంలో సెలక్షన్ కమిటీ విఫలమవుతోందని విమర్శకులు భావిస్తారు. 4. సంజూ శాంసన్ నిరంతర నిరీక్షణ: ప్రతి సిరీస్ ఎంపిక సమయంలోనూ వినిపించే పేరు సంజూ శాంసన్. అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతడిని జట్టులోకి తీసుకోవడం, ఆ వెంటనే బెంచ్‌కే పరిమితం చేయడం లేదా డ్రాప్ చేయడం పట్ల సోషల్ మీడియాలో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తమవుతుంటాయి. కేరళ ప్లేయర్ పట్ల సెలక్టర్లు వివక్ష చూపుతున్నారని అభిమానులు ఆరోపిస్తుంటారు. 5. సీనియర్ల తొలగింపు (పుజారా -- రహానే): టెస్ట్ క్రికెట్‌లో టీమ్ ఇండియా వెన్నెముకగా నిలిచిన అజింక్యా రహానే, ఛతేశ్వర్ పుజారాలను జట్టు నుంచి తొలగించిన తీరు కూడా వివాదాస్పదమైంది. యువతకు అవకాశం ఇవ్వాలనే నిర్ణయం సరైనదే అయినా, వారిని గౌరవప్రదంగా పంపలేదనే అభిప్రాయం వ్యక్తమైంది. సెలక్షన్ అనేది ఎప్పుడూ కత్తిమీద సామే. ఎంతమందిని ఎంపిక చేసినా, ఎవరో ఒకరికి అన్యాయం జరిగిందనే వాదన వినిపిస్తూనే ఉంటుంది. అయితే, కేవలం ఫిట్‌నెస్ లేదా 'త్రీడీ' నైపుణ్యం వంటి కారణాలతో ప్రతిభ ఉన్న ఆటగాళ్లను దూరం మాత్రం టీమ్ ఇండియాకు నష్టం కలిగిస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.

# బడ్జెట్ 2026 మధ్యతరగతికి మేలు చేస్తుందా?




యావత్ దేశం మొత్తం రాబోయే బడ్జెట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇది మన దేశపు 88వ సాధారణ బడ్జెట్. ఈసారి బడ్జెట్ 2026పై మధ్యతరగతి వర్గాలకు భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక మందగమనం, బలహీనమైన దేశీయ డిమాండ్ మధ్య, ప్రభుత్వం ఉపశమనం కల్పించాల్సిన ఒత్తిడిలో ఉంది. ట్యాక్స్ రిలీఫ్, ఉద్యోగ కల్పన బడ్జెట్‌లో ప్రాధాన్యతలుగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అదనంగా ప్రభుత్వం ఆర్థిక లోటును నియంత్రించాల్సి ఉంటుంది. అందువల్ల ఈ బడ్జెట్ మధ్యతరగతికి శుభవార్త చెబుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.2026 బడ్జెట్‌లో మధ్యతరగతి వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ రిలీఫ్ లభించవచ్చు. గత బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను ఉపశమనం కల్పించారు. ఇప్పుడు పన్ను రహిత ఆదాయ పరిమితిని మరింత పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. జీతం పొందే తరగతికి ప్రామాణిక మినహాయింపు పెంపు కూడా చాలా కాలంగా ఉన్న డిమాండ్. ఇది జరిగితే మధ్యతరగతి వారి చేతుల్లో ఎక్కువ డబ్బు మిగిలి ఉంటుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం వినియోగాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో డిమాండ్‌ను బలోపేతం చేయడం ప్రాధాన్యత కావచ్చు. పన్ను ఉపశమనంతో పాటు +టు నియమాలను సరళీకరించవచ్చు. ఇది రోజువారీ ఖర్చులపై భారాన్ని తగ్గిస్తుంది.మధ్యతరగతికి.మధ్యతరగతి వారు 2026 బడ్జెట్ నుండి ప్రధాన ప్రకటనల కంటే చిన్నదైన కానీ ప్రభావవంతమైన నిర్ణయాలను ఆశిస్తున్నారు. ట్యాక్స్ రిలీఫ్, ఉపాధి అవకాశాలు, ద్రవ్యోల్బణ నియంత్రణ కీలకమైన అంశాలు. ప్రభుత్వం వినియోగం, ఆదాయాన్ని పెంచడంపై దృష్టి పెడితే, సాధారణ కుటుంబాలు ఉపశమనం పొందవచ్చు. బడ్జెట్ రోజున చేయబోయే ప్రకటనలపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది.రైల్వేలకు ప్రాధాన్యతరేటింగ్ ఏజెన్సీలు, నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ బడ్జెట్‌లో రైల్వేలు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. కొత్త రైలు మార్గాలు వేయడం, ట్రాక్‌లను డబుల్ చేయడం, సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు గణనీయమైన ఉపాధిని సృష్టిస్తాయని భావిస్తున్నారు. మౌలిక సదుపాయాల పెట్టుబడి నిర్మాణ, సేవా రంగాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. పరోక్షంగా మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

# క్రెడిట్ కార్డులు వాడేవారందరూ తెలుసుకోవాల్సిన విషయం



భారత్‌లో క్రెడిట్ కార్డుల వినియోగం ఎక్కువగా ఉంది. ఎవ్వరి దగ్గర చూసినా వ్యాలెట్లలో ఇవి కనిపిస్తున్నాయి. కొంతమంది ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులు వాడుతున్నారు. ఆఫర్లు, డిస్కౌంట్లు వస్తాయనే ఉద్దేశంతో కొంతమంది వీటిని ఉపయోగిస్తుంటే.. మరికొంతమంది డబ్బు అవసరాల కోసం వినియోగిస్తున్నారు.క్రెడిట్ కార్డుల వినియోగం భారత్ లో భారీగా పెరుగుతోంది. ఉద్యోగులు, వ్యాపారస్తులతో పాటు సామాన్య ప్రజలు కూడా వీటిని వాడుతున్నారు. ఆఫర్లు, డిస్కౌంట్స్, క్యాష్ బ్యాక్ ఆఫర్లతో పాటు అత్యవసర సమయంలో డబ్బులు అవసరమైనప్పుడు ఉపయోగపడతామనే కారణంతో క్రెడిట్ కార్డులను వినియోగిస్తున్నారు. అలాగే క్రెడిట్ కార్డులు వాడి టైమ్‌కి చెల్లించడం ద్వారా సిబిల్ స్కోర్ పెరుగుతుందనే కారణంతో కొంతమంది యూజ్ చేస్తున్నారు.క్రెడిట్ కార్డుల వినియోగం భారత్‌లో భారీగా పెరుగుతోంది. ఉద్యోగులు, వ్యాపారస్తులతో పాటు సామాన్య ప్రజలు కూడా వీటిని వాడుతున్నారు. ఆఫర్లు, డిస్కౌంట్స్, క్యాష్ బ్యాక్ ఆఫర్లతో పాటు అత్యవసర సమయంలో డబ్బులు అవసరమైనప్పుడు ఉపయోగపడతామనే కారణంతో క్రెడిట్ కార్డులను వినియోగిస్తున్నారు. అలాగే క్రెడిట్ కార్డులు వాడి టైమ్‌కి చెల్లించడం ద్వారా సిబిల్ స్కోర్ పెరుగుతుందనే కారణంతో కొంతమంది యూజ్ చేస్తున్నారు.అయితే కస్టమర్లకు క్రెడిట్ కార్డు మంజూరు చేసేటప్పుడు బ్యాంకులు లిమిట్ విధిస్తాయి. ఒక్కొక్కరికి ఒక్కోలా క్రెడిట్ లిమిట్ అందిస్తాయి. అసలు ఈ లిమిట్‌ను బ్యాంకులు ఎలా నిర్ణయిస్తామనే అనుమానం చాలామందికి ఉంటుంది. ఏయే అంశాలు పరిగణలోకి తీసుకుంటాయనే దానిపై చాలామందికి అవగాహన ఉండదు. అయితే కస్టమర్లకు క్రెడిట్ కార్డు మంజూరు చేసేటప్పుడు బ్యాంకులు లిమిట్ విధిస్తాయి. ఒక్కొక్కరికి ఒక్కోలా క్రెడిట్ లిమిట్ అందిస్తాయి. అసలు ఈ లిమిట్‌ను బ్యాంకులు ఎలా నిర్ణయిస్తామనే అనుమానం చాలామందికి ఉంటుంది. ఏయే అంశాలు పరిగణలోకి తీసుకుంటాయనే దానిపై చాలామందికి అవగాహన ఉండదు.క్రెడిట్ కార్డు లిమిట్‌ను నిర్ణయించడంలో బ్యాంకులు మీ నెలవారీ జీతం, వార్షిక ఆదాయాన్ని పరిశీలిస్తాయి. ప్రతీ నెలా మీ అకౌంట్లో ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఎంత జమ అవుతుందనే విషయాన్ని లెక్కిస్తారు. ఎక్కువ ఆదాయం మీ అకౌంట్లో జమ అవుతుంటే క్రెడిట్ లిమిట్ ఎక్కువగా అందిస్తారు. ఆదాయం తక్కువగా ఉంటే లిమిట్ తక్కువగా ఇస్తారు.క్రెడిట్ కార్డు లిమిట్‌ను నిర్ణయించడంలో బ్యాంకులు మీ నెలవారీ జీతం, వార్షిక ఆదాయాన్ని పరిశీలిస్తాయి. ప్రతీ నెలా మీ అకౌంట్లో ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఎంత జమ అవుతుందనే విషయాన్ని లెక్కిస్తారు. ఎక్కువ ఆదాయం మీ అకౌంట్లో జమ అవుతుంటే క్రెడిట్ లిమిట్ ఎక్కువగా అందిస్తారు. ఆదాయం తక్కువగా ఉంటే లిమిట్ తక్కువగా ఇస్తారు.ఇక క్రెడిట్ కార్డ్ లిమిట్‌ను నిర్ణయించడంలో మీ సిబిల్ స్కోర్ కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. 750 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీరు నమ్మకమైన కస్టమర్లుగా బ్యాంకులు పరిగణిస్తాయి. దీంతో వీరికి అధిక లిమిట్‌ను ఆఫర్ చేస్తాయి. ఇక మీకు వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం సొమ్ము ఈఎంఐలకు చెల్లిస్తుంటే క్రెడిట్ కార్డు లిమిట్ ఎక్కువగా ఇవ్వరు. ఇక క్రెడిట్ కార్డ్ లిమిట్‌ను నిర్ణయించడంలో మీ సిబిల్ స్కోర్ కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. 750 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీరు నమ్మకమైన కస్టమర్లుగా బ్యాంకులు పరిగణిస్తాయి. దీంతో వీరికి అధిక లిమిట్‌ను ఆఫర్ చేస్తాయి. ఇక మీకు వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం సొమ్ము ఈఎంఐలకు చెల్లిస్తుంటే క్రెడిట్ కార్డు లిమిట్ ఎక్కువగా ఇవ్వరు.ఒక్కసారి క్రెడిట్ కార్డు పొందిన తర్వాత మీరు లిమిట్‌ను పెంచుకోవచ్చు. మీ జీతం పెరిగినా లేదా ఆదాయం పెరిగినా బ్యాంకులు మీకు మెస్సేజ్‌లు పంపుతాయి. ఇలాంటి సమయంలో లిమిట్ పెంపు రిక్వెస్ట్ పెట్టుకోండి. బ్యాంకులు పరిశీలించి మీ క్రెడిట్ కార్డు లిమిట్‌ను పెంచుతాయి. అలాగే మీరు సకాలంలో బిల్లులు చెల్లించకపోతే లిమిట్‌ను కూడా తగ్గిస్తాయి. దీంతో ఈ తప్పు చేయకండిఒక్కసారి క్రెడిట్ కార్డు పొందిన తర్వాత మీరు లిమిట్‌ను పెంచుకోవచ్చు. మీ జీతం పెరిగినా లేదా ఆదాయం పెరిగినా బ్యాంకులు మీకు మెస్సేజ్‌లు పంపుతాయి. ఇలాంటి సమయంలో లిమిట్ పెంపు రిక్వెస్ట్ పెట్టుకోండి. బ్యాంకులు పరిశీలించి మీ క్రెడిట్ కార్డు లిమిట్‌ను పెంచుతాయి. అలాగే మీరు సకాలంలో బిల్లులు చెల్లించకపోతే లిమిట్‌ను కూడా తగ్గిస్తాయి. దీంతో ఈ తప్పు చేయకండి

# బంగారం ధరలపై బిగ్ రిలీఫ్



ఆదివారం బంగారం రేట్లు స్థిరంగా కొనసాగుతున్నాయి. గోల్డ్ రేట్లు రోజురోజుకి పెరుగుతూ వస్తోన్నాయి. గత వారం రోజుల్లో ఏకంగా రూ.3 వేలకుపైగా పెరిగింది. కొద్ది రోజులుగా పెరుగుతూ వస్తోన్న ధరలతో కొనుగోలుదారులు షాక్ అవుతున్నారు. ఆదివారం ధరలు కాస్త స్థిరంగా ఉండటంతో కొనుగోలుదారులు ఊరట చెందుతున్నారు. ఆదివారం తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి బంగారం ధరలు ఇలా.–హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ బంగారం ధర రూ.1,43,780 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,31,800 వద్ద స్థిరపడింది.–విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,43,780 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,31,800 వద్ద స్థిరపడింది.–చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బారం ధర రూ.1,44,870గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,44,870 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,32,800గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,32,800 వద్ద స్థిరపడింది.–బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,780 వద్ద కొనసాగుతోంది. శనివారం ఈ ధర రూ.1,43,780 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,31,800 వద్ద కొనసాగుతోంది. శనివారం ఈ ధర రూ.1,31,800 వద్ద స్థిరపడింది.–ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,930 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,43,930 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గేల్డ్ రేటు రూ.1,31,950 వద్ద కొనసాగుతుండగా.. నిన్న ఈ ధర రూ.1,31,950 వద్ద స్థిరపడిందివెండి ధరల్లో మార్పులు–వెండి ధరలు 3 లక్షల మార్క్‌కు చేరుకున్నాయి–హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి రూ.3,10,000 వద్ద కొనసాగుతోంది.–విజయవాడ, విశాఖపట్నంలో కూడా కేజీ వెండి ధర రూ.3,10,000గా ఉంది.–చెన్నైలో కేజీ వెండి రూ.3,10,000 వద్ద కొనసాగుతోంది–ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.2,95,000 వద్ద కొనసాగుతోంది

# ఇదే పూరి జీవితంలో సక్సెస్ మంత్రం మీరు ఫాలో అయితే




ప్రముఖ చిత్ర దర్శకుడు పూరి జగన్నాథ్ తన విజయ రహస్యం, స్ఫూర్తిదాయక పనితీరు గురించి ఒక ఆసక్తికరమైన అంశాన్ని పంచుకున్నారు. ఆయన ఖాళీగా ఉండటాన్ని అస్సలు ఇష్టపడరట. ఖాళీగా ఉంటే రాత్రి నిద్ర కూడా పట్టదని, నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండటమే తన అలవాటు అని ఆయన వెల్లడించారు. పూరి జగన్నాథ్ దినచర్య తెల్లవారుజామునే మొదలవుతుంది. తన డ్రైవర్, ఇతర సిబ్బంది కంటే ముందే నిద్రలేచి పనులలోకి దిగుతానని ఆయన తెలిపారు. ఐదు గంటలకు అలారం పెట్టుకున్నా, అరగంట ముందే లేచి ఐదు ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూస్తుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ నిరంతర పనిచేయాలనే తత్వం తనను ఎప్పుడూ చురుకుగా ఉంచుతుందని, దీనివల్ల జబ్బులు, జ్వరాలు దరిచేరవని ఆయన గట్టిగా నమ్ముతారు. పని చేయడం ద్వారా లభించే శక్తి, ఆరోగ్యం తనను ఎప్పుడూ ఉత్సాహంగా ఉంచుతాయని పూరి జగన్నాథ్ అభిప్రాయపడ్డారు. ఈ పని పట్ల నిబద్ధతే ఆయన విజయానికి ప్రధాన కారణాలలో ఒకటిగా చెబుతుంటారు.కాగా ప్రస్తుతం విజయ్ సేతుపతితో స్లమ్ డాగ్ అనే సినిమా తెరకెక్కిస్తున్నారు పూరి జగన్నాథ్. ఈ సినిమాతో ఆయన బౌన్స్ అవ్వాలని ఇండస్ట్రీ వర్గాలతో పాటు అభిమానులు కోరుకుంటున్నారు.

# రికార్డింగ్ రూమ్ టు మేకప్ రూమ్



తెలుగు సినీ ఇండస్ట్రీలో ఆయన మ్యూజిక్ వినిపిస్తే చాలు థియేటర్లు దద్దరిల్లిపోవాల్సిందే. తనదైన స్టెప్పులతో స్టేజ్ మీద మ్యాజిక్ చేసే ఈ రాక్ స్టార్, ఇప్పుడు వెండితెరపై హీరోగా విశ్వరూపం చూపించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటివరకు కేవలం స్వరాలనే నమ్ముకున్న ఈ స్టార్ కంపోజర్, ఇప్పుడు మేకప్ వేసుకుని కెమెరా ముందుకు వస్తున్నారు. ఆయన మాత్రమే కాదు, టాలీవుడ్‌ను ఊపేస్తున్న మరో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ కూడా చాలా కాలం తర్వాత మళ్ళీ నటుడిగా పలకరించబోతున్నారు.రాక్ స్టార్ హీరోగా 'ఎల్లమ్మ'.చాలా కాలంగా టాలీవుడ్ సర్కిల్స్‌లో ఒక వార్త గట్టిగా వినిపిస్తోంది. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నారని అందరూ అనుకున్నదే ఇప్పుడు నిజమైంది. 'బలగం' సినిమాతో దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వేణు ఎల్దండి, ఈ ప్రాజెక్టును తెరకెక్కిస్తున్నారు. నిజానికి ఈ కథను కొందరు హీరోలు రిజెక్ట్ చేసినప్పటికీ, వేణు మాత్రం దేవిశ్రీప్రసాద్ అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తారని నమ్మారు.'ఎల్లమ్మ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాతో డీఎస్పీ తనలోని నటుడిని పరిచయం చేయబోతున్నారు. సంగీత దర్శకుడిగానే కాకుండా మంచి డాన్సర్‌గా పేరున్న ఆయన, ఈ చిత్రంతో ఏ స్థాయి పర్ఫార్మెన్స్ చూపిస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.తమన్ రీ-ఎంట్రీ.. రెహమాన్ కొత్త అవతారం.ఈ జాబితాలో మరో సెన్సేషన్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పేరు కూడా వినిపిస్తోంది. గతంలో 'బాయ్స్ చిత్రంతో నటుడిగా మెరిసిన తమన్, చాలా కాలం తర్వాత మళ్ళీ ముఖానికి మేకప్ వేసుకోబోతున్నారు. ఆయనతో పాటు ఆస్కార్ గ్రహీత ఏఆర్ రెహమాన్ కూడా ఒక క్రేజీ ప్రాజెక్టుతో నటుడిగా, దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. 'మూన్ వాక్ల అనే చిత్రంలో రెహమాన్ తన కొత్త అవతారాన్ని చూపించనున్నారు. ఇలా టాప్ మ్యూజిక్ డైరెక్టర్లంతా ఒకేసారి హీరోలుగా మారి అదృష్టాన్ని పరీక్షించుకోవడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.కోలీవుడ్ దారిలో టాలీవుడ్.తమిళ చిత్ర పరిశ్రమలో మ్యూజిక్ డైరెక్టర్లు హీరోలుగా మారి బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టడం మనం చూస్తూనే ఉన్నాం. విజయ్ ఆంటోని 'బిచ్చగాడు' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా ఫుల్ బిజీ అయిపోయారు. ఇప్పుడు అదే బాటలో తెలుగు కంపోజర్స్ కూడా ప్రయాణం మొదలుపెట్టారు. కేవలం మ్యూజిక్ రూమ్‌కే పరిమితం కాకుండా, వెండితెరపై కూడా సత్తా చాటగలమని వీరు నిరూపించడానికి సిద్ధమవుతున్నారు. మరి ఈ సంగీత సామ్రాజ్య అధినేతలు వెండితెరపై హీరోలుగా ఎంతవరకు మెప్పిస్తారో చూడాలి.

## వారెవ్వా..! ఐశ్వర్య రాజేష్ క్యూట్ ఫోటోలకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే




తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది.తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అదే విధంగా తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార.ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అదే విధంగా తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార.గతంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ .. రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ ముద్దుగుమ్మ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. గతంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ .. రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ ముద్దుగుమ్మ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. గత ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్ నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత ఐశ్వర్య పేరు మారుమ్రోగింది. గత ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్ నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత ఐశ్వర్య పేరు మారుమ్రోగింది. సినిమాలతో ఈ చిన్నది పెద్దగా బిజీగా ఉండటం లేదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంది. నెటిజన్స్ ఈ ముద్దుగుమ్మ అందానికి ఫిదా అవుతున్నారు. సినిమాలతో ఈ చిన్నది పెద్దగా బిజీగా ఉండటం లేదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ లో ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంది. నెటిజన్స్ ఈ ముద్దుగుమ్మ అందానికి ఫిదా అవుతున్నారు.

## నాగార్జున, అమల లవ్‌స్టోరీ టాప్ సీక్రెట్ ఇదే



నటుడు సురేష్ చక్రవర్తి తన ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. నటి అమల అక్కినేనితో తనకున్న అనుబంధం, ఆమె అరంగేట్రం, నాగార్జునతో లవ్ స్టోరీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సురేష్ చక్రవర్తి అమల అక్కినేనికి సొంత అన్నయ్య కానప్పటికీ, ఇండస్ట్రీలో ఆమెకు అన్నయ్యగా, మేనేజర్‌గా ఉండేవారు. ఆమెను తన సొంత చెల్లెలిగా భావించానని.. ఐదారు సంవత్సరాల పాటు ఒకే ఇంట్లో కలిసి జీవించామని చెప్పారు. ఇక అమల సినీ అరంగేట్రం గురించి మాట్లాడుతూ.. దర్శకుడు టి. రాజేందర్ తన సినిమా కోసం ఒక నటి కోసం చూస్తున్నప్పుడు.. తానే అమలను సిఫార్సు చేశానన్నారు. మొదట నటించడానికి అమల ఆసక్తి చూపించాదు. కానీ తానే ఆమెను ఒప్పించాను. ఒకసారి అమల షూటింగ్‌కు రాలేనని టెలిగ్రామ్ పంపింది.ఆ సమయంలో ఆమె మనసు మార్చేందుకు దర్శకుడు రాజేందర్ తన సాయం కోరారని సురేష్ అనరు. ఇక అప్పుడే తన స్నేహితుడు జగపతిబాబు సహాయంతో విశాఖపట్నంలో అమల ఎక్కడుందో కనిపెట్టాం. అమల రోడ్డు పక్కన ఒక కుక్కకు ఫుడ్ తినిపిస్తూ కనిపించింది. ఆమె జంతువుల పట్ల చూపించే ప్రేమను అప్పుడే అర్థం చేసుకున్నాం. అప్పటి నుంచి ఇప్పటిదాకా.. ఆమె అలానే ఉంది. ఎంత పేరు, ప్రతిష్టలు పెరిగినా.. సామాన్యంగా తన జీవితాన్ని సాగిస్తోందని అమల సింప్లిసిటీని పొగిడారు సురేష్.సొంతూరిలోనే సింపుల్ వ్యాపారం.. నెలకు రూ. లక్ష పక్కా..అమల ఓ ఇంట్రోవర్ట్. తన మనసులోని మాటను ఎక్కువగా బయటపెట్టదు. నాగార్జున, అమల లవ్ స్టోరీ గురించి తనకు ముందుగా తెలియదు. నాగార్జుననే అమలకు మొదట ప్రపోజ్ చేసి ఉంటారని తాను భావిస్తున్నానని సురేష్ అన్నారు. అమల సింప్లిసిటీ, డౌన్ టు ఎర్త్ స్వభావం, డబ్బుపై ఆసక్తి లేకపోవడం, జంతువుల పట్ల ప్రేమ లాంటి లక్షణాలతోనే నాగార్జున ఆమెను ఇష్టపడి ఉంటారని సురేష్ తెలిపారు. అక్కినేని కుటుంబంలోకి వెళ్ళిన తర్వాత కూడా.. అమలతో తనకున్న బంధం కొనసాగుతోందని.. తాను కెరీర్ పరంగా బిజీ కావడం, ఆ తర్వాత ఆస్ట్రేలియాకు వెళ్ళడం వల్ల తరచుగా కలవడం కుదరట్లేదని వివరించారు.

# రూ.1200కోట్ల హీరోయిన్ మనసు దోచిన టాలీవుడ్ హీరో!



భారీ హిట్ సినిమాలో తన నటనతో అందరినీ మంత్రముగ్ధులను చేసిన ఆ బ్యూటీ, ఇప్పుడు టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ఈ క్రమంలో తన మనసులోని మాటను బయటపెట్టి అభిమానులకు పెద్ద సర్ప్రైజ్ ఇచ్చింది. తెలుగులో తన ఫేవరెట్ హీరో ఎవరో వెల్లడిస్తూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ 1200 కోట్ల భామ ఎవరో, ఆమె మనసు గెలుచుకున్న ఆ టాలీవుడ్ స్టార్ ఎవరో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఆ నటి మరెవరో కాదు.. 'దురంధర్ణ సెన్సేషన్ సారా అర్జున్.భారీ చిత్రాల దర్శకుడు గుణశేఖర్ సరికొత్త నటీనటులతో తెరకెక్కించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'యుఫోరియా'. ఫిబ్రవరి 6న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా సారా మాట్లాడుతూ తన వ్యక్తిగత ఇష్టాలను పంచుకున్నారు. అందులో భాగంగా తన ఫేవరెట్ హీరో విజయ్ దేవరకొండ అని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. రౌడీ స్టార్ పై తనకున్న అభిమానాన్ని చాటుకోవడంతో విజయ్ ఫ్యాన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో పండగ చేసుకుంటున్నారు.సారా అర్జున్ 'యుఫోరియా' సినిమాను ఏడాది క్రితమే అంగీకరించారు. అయితే ఈ సినిమా వాయిదాలు పడుతూ వస్తుండగా, ఈలోపే ఆమె నటించిన బాలీవుడ్ మూవీ 'దురంధర్ణ విడుదలైంది. ఆ సినిమా ప్రపంచవ్యాప్తంగా అంచనాలకు మించి 1200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి సారా అర్జున్ క్రేజ్‌ను స్కై హైకి తీసుకెళ్లింది. ఇప్పుడు అదే క్రేజ్‌తో ఆమె టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతుండటంతో 'యుఫోరియా'పై అంచనాలు భారీగా పెరిగాయి.డ్రగ్స్? మాఫియా నేపథ్యంలో.ఈ సినిమా కేవలం రొమాంటిక్ డ్రామా మాత్రమే కాదు, సమాజంలో కుర్రకారును వేధిస్తున్న డ్రగ్స్ సమస్య చుట్టూ సాగే పవర్‌ఫుల్ థ్రిల్లర్. కంటికి రెప్పలా కాపాడుకున్న కొడుకు డ్రగ్స్ వలలో చిక్కుకుంటే, ఆ తల్లి తన బిడ్డను కాపాడుకోవడానికి చేసే పోరాటమే ఈ సినిమా అని ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. భూమికా చావ్లా తల్లి పాత్రలో కనిపిస్తుండగా, సారా అర్జున్ ఒక కీలక పాత్రలో మెప్పించబోతున్నారు. గుణశేఖర్ మార్క్ టేకింగ్ ఈ సినిమాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.గ్లోబల్ స్థాయిలో హిట్ అందుకున్న సారా అర్జున్, ఇప్పుడు టాలీవుడ్ ఎంట్రీతో ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి. తన ఫేవరెట్ హీరో విజయ్ దేవరకొండతో భవిష్యత్తులో ఆమె జంటగా నటించే అవకాశం వస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి డ్రగ్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ 'యుఫోరియా' గుణశేఖర్‌కు పూర్వవైభవం తీసుకువస్తుందో లేదో తెలియాలంటే ఫిబ్రవరి 6 వరకు ఆగాల్సిందే.

# అలా అడిగితే భూమిక నన్ను కొడుతుందేమో అనుకున్నా



తెలుగు సినీప్రియులకు డైరెక్టర్ గుణశేఖర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇప్పటివరకు తెలుగులో ఎన్నో విభిన్న కథలను తెరకెక్కించారు. రుద్రమదేవి, శాకుంతలం వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. చివరగా సమంత ప్రధాన పాత్రలో శాకుంతలం మూవీతో అడియన్స్ ముందుకు వచ్చారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రానికి ఆశించిన స్థాయిలో రివ్యూస్ రాలేదు. దీంతో కొన్నాళ్లు గ్యాప్ తీసుకుని.. ఇప్పుడు మూడేళ్ల తర్వాత యుఫోరియా సినిమాను రూపొందిస్తున్నారు. ఇందులో సీనియర్ హీరోయిన్ భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ మూవీ ఫిబ్రవరి 6న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ట్రైలర్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే డైరెక్టర్ గుణశేఖర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.ఎక్కువ మంది చదివినవి : ాూవ్షితీవంం ఝుఃంఅ: ఉదయాన్నే 4 గంటలకు ఆ పనులు చేస్తా.. నా ఫిట్నెస్ సీక్రెట్స్ ఇవే.. హీరోయిన్ రాశి.యుఫోరియా సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందని అన్నారు. కొత్త వాళ్లతోనే ఈ సినిమా చేయాలని దాదాపు ఆరు నెలలపాటు ఆడిషన్స్ చేశామని.. 20 మంది వరకు కొత్తవారిని తీసుకున్నామని.. ఎలాంటి రికమండేషన్ లేకుండా కేవలం ఆడిషన్స్ చేసి టాలెంట్ చూసి సెలక్ట్ చేసినట్లు చెప్పారు. సినిమాలో 17 ఏళ్ల అమ్మాయి పాత్ర అవసరమైందని.. కథ వింటున్నప్పుడే పొన్నియన్ సెల్వన్ మూవీ చేసిన సారా అర్జున్ బాగుంటుందని తన కూతురు నీలిమ చెప్పిందని అన్నారు. సారా అర్జున్ చాలా మెచ్యూర్ గా ఆలోచిస్తుందని.. సినిమా గురించి చెప్పగానే వాళ్ల నాన్న ఓకే చేశారని తెలిపారు. ఇక తర్వాత ఈ సినిమాలో భూమిక తల్లి పాత్రలో కనిపించనుందని అన్నారు."వింధ్య పాత్ర సినిమాకు బ్యాక్ బోన్. ఆ పాత్ర కోసం ఎవరిని తీసుకుందామని ఆలోచించగా.. భూమిక బాగుంటుందని మా అమ్మాయి చెప్పింది. కానీ నేను వద్దన్నాను. ఎందుకంటే భూమికను తల్లిగా చూడడం నాకు ఇష్టం లేదు. భూమిక అంటే నా స్వప్న (ఒక్కడు సినిమాలో భూమిక పాత్ర పేరు). అలాంటి అమ్మాయి 17 ఏళ్ల కుర్రాడికి తల్లి ఏంటీ అనిపించింది. కానీ ఆ పాత్రకు ఆమె న్యాయం చేయగలదు అనిపించింది.